RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 15 పేజీలు: 08 ఆదివారం 29 జూన్ 2025

# పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్




ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిలో దివంగత నాయకుడు పీజేఆర్ (పి.జనార్దన్ రెడ్డి) కీలక పాత్రను గుర్తుచేసుకున్నారు.జంటనగరాల్లో 25 ఏళ్ల పాటు పీజేఆర్ శకం నడిచిందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చిన ప్రజలకు పీజేఆర్ అండగా నిలిచారని, వారిపై ఎవరైనా దౌర్జన్యం చేస్తే వెంటనే స్పందించేవారని తెలిపారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా అందరికీ అందుబాటులో ఉండేవారు. ప్రజా సమస్యలతో పాటు పార్టీకి ఆయన అందించిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేం. పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీని తలపించేదని అన్నారు.హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు రావడానికి పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని సీఎం పేర్కొన్నారు. ఈరోజు నగరంలో సురక్షితమైన మంచినీరు తాగుతున్నారంటే వారంతా పీజేఆర్‌ను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగంగా ఉండేదని గుర్తుచేసిన సీఎం, పీజేఆర్ కృషి వల్లే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైందని చెప్పారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి పునాది వేయగా, చంద్రబాబు దాన్ని మరో స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ ప్రాజెక్టును మహారాష్ట్రకు తరలించాలని కుట్రలు జరిగినా, పీజేఆర్ అడ్డుపడి హైదరాబాద్‌లో నిలిపారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు.



# ట్రంప్ చాలా ధైర్యవంతుడు

ప్రజా గొంతుక డెస్క్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్పు.. రష్యా అధ్యక్షుడు పుతిన్ పొగడ్తలతో ముంచేత్తారు. " ఇరు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. ట్రంప్ చాలా ధైర్యవంతుడు. రెండుసార్లు హత్యాయత్నం నుంచి బయటపడ్డాడు. త్వరలోనే నేను ట్రంప్ను కలుస్తానని" పుతిన్ అన్నారు.

# టమోటా ధరలపై రైతుల ఆశలు



టమోటా ధరలపై రైట్కతులు ఆశలు పెంచుకుంటున్నారు. గత 8 నెలలుగా టమోటా ధరలు గణనీయంగా పడిపోయాయి. సాధారణంగా ఏప్రిల్, మే మాసాల్లో తప్పక టమోటా ధరలు పెరుగుతుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది.



# తెలంగాణ భవన్ దగ్గర తీవ్ర ఉద్రిక్తత..

ప్రజా గొంతుక డెస్క్ తమమీద అసత్య కథనాలు ప్రచురిస్తున్నారని బీఆర్ఎస్ కు చెందిన కొంత మంది నేతలు, కార్యకర్తలు మహాటీవీఆఫీస్ మీద దాడికి దిగటం సంచలనంగా మారింది. ఏకంగా ఆఫీస్ కు వెళ్లి అక్కడి కార్లను ధ్వంసం చేయడమే కాకుండా.. ఆఫీస్ లోకూడా హల్ చల్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ భవన్ దగ్గరకు చేరుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణ నెలకొంది. అరెస్ట్ వారెంట్ లేకుండా.. తమ ఆఫీస్ లోకి ప్రవేశించకూడదని తెల్చిచెప్పారు.క్రమంలో తోపులాట చోటు చేసుకుంది. మరోవైపు.. మండలి ప్రతి పక్షనేత మధు సూదన చారి తెలంగాణ భవన్ కు చేరుకున్నారు.పోలీసులు.. గెల్లు శ్రీనివాస్ ను బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మరికొంత మంది బీఆర్ఎస్ నేతల్ని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

# భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

ప్రజా గొంతుక డెస్క్ ఫ్యూచర్ సిటీ భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇవాళ(శనివారం) జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి పరిశ్రమల శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు.స్పోర్ట్స్ క్యాంప్లెక్స్‌లో క్రికెట్, ఫుట్‌బాల్, గోల్ఫ్ వంటి అన్ని క్రీడలు ఉండేలా ప్లాన్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



# దేశానికి ఒక్క రాజ్యాంగం చాలు..

ప్రజా గొంతుక డెస్క్ దేశం మొత్తానికి ఒకే రాజ్యాంగం ఉండాలని బీఆర్ అంబేద్కర్ భావించారని, అప్పుడే దేశం ఐక్యంగా ఉంటుందని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు.ఏ రాష్ట్రానికైనా మరో రాజ్యాంగం ఉండాలనే ఆలోచనకు అంబేద్కర్ ఎప్పుడూ మద్దతివ్వలేదని గవాయ్ స్పష్టంచేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 'రాజ్యాంగ పీఠిక పార్క్' (కాన్‌స్టిట్యూషన్ ప్రీయంబిల్ పార్క్)ను గవాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టికల్ 370ను రద్దు చేసిన కేంద్ర నిర్ణయానికి మద్దతిచ్చే సమయంలో అంబేద్కర్ ఆశించిన 'ఒక దేశం-ఒకే రాజ్యాంగం' భావన నుంచి సుప్రీంకోర్టు స్ఫూర్తి పొందిందని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సమర్థించిన ఐదుగురు జడ్జీల రాజ్యంగ ధర్మాసనంలో గవాయ్ కూడా ఉన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 జూన్ 2025



# ఘనంగా పీవీ నరసింహారావుజయంతి.

సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆవుల రాజిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 28:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి. ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పదంలో నిలిపిన దర్శనికుడు, బహుభాషా కోవిదుడు, దేశం గర్వించదగ్గ నాయకులు, తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి నవీన్ గుప్తా, మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, వారాల గణేష్,సుధీర్ రెడ్డి, బుర్ర మురళి గౌడ్, ఆచారి, పుట్ట మహేందర్, బొమ్మిడాల శంకర్, బీచ్కుంద అంజయ్య, బిజిలిపురం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ,చిట్టేడి, జనార్దన్ రెడ్డి

వలిగొండ జూన్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని,ఆరూరు గ్రామంలో బీసీ కాలనీ లో ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారులయినా బండారు రాజమ్మ , జినుకల లింగమ్మ, నూతన గృహాలకు వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి.భూమి పూజ చెయ్యడం జరిగింది , జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహా రెడ్డి,మాజీ సర్పంచ్ లు దానయ్య, చెమ్మయ్య, సింగల్ విండో డెరక్టర్ఆవుల స్వామి,లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్త బండి రవి కుమార్,చిట్టెడ్డి దామోదర్ రెడ్డి, పిట్టల సుధాకర్,చిలకమర్రి నరసింహ చారి బ్రహ్మ చారి, లోతుకుంట రాములు,రెబ్బాస్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి రమేష్, మరియు సిబ్బంది,అరుర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,,

# న్యూస్ యాంకర్ స్వేచ్ఛ. చిత్ర పటానికి నివాళిలు

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్...



టీ.న్యూస్ చానల్లో,న్యూస్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ అనే మహిళ జర్నలిస్ట్, శుక్రవారం రాత్రి బలవన్మరణానికి పలుపడిన ఘటనపై,శనివారం తిరుమలాయపాలెం మండలకేంద్రం.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ..యాంకర్ స్వేచ్ఛ మృతి జర్నలిజానికి తీరని లోటని అన్నారు.ఆమె కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, కోశాధికారి ఉబ్బని సుందర్ రావు,ఉపాధ్యక్షులు పోలేపొంగు నాగరాజు,కూరపాటి విజయ్,గౌరవ సలహాదారుడు మేకల నాగరాజు,సహాయ కార్యదర్శి యడవల్లి నాగరాజు,ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, కమిటీ సభ్యులు పెదముత్తం కనకరాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లాను కలిసిన ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండలాల మాజీ ఎంపీపీ బద్దిపడిగ కృష్ణ రెడ్డి బీ.ఆర్.ఎస్ నాయకులు

మద్దూరు మండల // ప్రజాగొంతుక ప్రతినిధి // (ఏలూరి, బాలకృష్ణ)



జనగామ నియోజకవర్గ ప్రజల ధైర్యం, ఆపదబాంధవుడు, జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డిని శస్త్ర చికిత్స అనంతరం వారి యొక్క యోగక్షేమాలు, బాగోగులు కనుక్కొని, ఎమ్మెల్యే పల్లాను వారి నివాసం లో ఉమ్మడి మద్దూరు %ಌ% దూల్మిట్ట మండలాల ఎంపీపీ బద్ది పడిగ కృష్ణారెడ్డి, తమ పార్టీ నాయకులతో కార్యకర్తలతో అధిక సంఖ్య లో బయలుదేరి వెళ్లి పరామర్శించారు, ఈ సందర్భంగా మండల ఎంపీపీ పల్లా తో మాట్లాడుతూ, మన జనగామ ప్రజలు మీ రాక కోసం ఎదురు చూస్తున్నారని, త్వరగా కోలుకోని మన మండల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని, మీ ఆరోగ్యం బాగుపడాలి, మీరు ప్రజల్లోకి రావాలి అని అన్నారు, ఈ సందర్భంగా పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నాగిళ్ళ తిరుపతిరెడ్డి, పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు ఆకుల యాదగిరి, బి.ఆర్.ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కమలాకర్ యాదవ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూల్ల ఆనందం, బి.ఆర్.ఎస్ పార్టీ మండల పార్టీ యూత్ అధ్యక్షులు గూడ రవీందర్ రెడ్డి, బి.ఆర్.ఎస్.వి మండల అధ్యక్షులు పోతుగంటి రవీందర్ గౌడ్, పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షులు మాచర్ల రఘు, మరియు మండల ముఖ్య నాయకులు కిరణ్,గౌరీష,సుజిత్, తదితరులు పాల్గొన్నారు.




# రామకృష్ణ పూర్ సిపిఐ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణాపూర్ శనివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి గా రెండోసారి ఎన్నికైన రామడుగు లక్ష్మణ్ కు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా జిల్లా మహాసభలో చేసిన తీర్మానాలను పార్టీ ప్రజా సంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యలకు పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై చర్చించినారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కారము చేయాలని రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ లో బల్లర్ష ఎక్స్ప్రెస్ రైలును ఆపాలని మున్సిపాలిటీ పరిధిలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ మీద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు నక్క వెంకటాస్వామి వనం సత్యనారాయణ కాదండి సాంబయ్య మామిడి గోపీమహిళ సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మణెమ్మ సిపిఐ పార్టీ నాయకులు మదాసు శంకర్ పొలవేని చెందెర్ పందుల భూమయ్య మారపెల్లి రవి మద్దెలా శంకర్ ముతుకుల రాజు బోయపోతుల కొమురయ్యకారుకూరి రాయలింగు పాతర్ల రాములు చీర్ల ముకుందు ఎండి హుస్సేన్ గురవయ్య జంగపెల్లి సత్తన్న గంగాధరి మల్లయ్య చిరంజీవి బత్తుల మొగిలి తదితరులు పాల్గోన్నారు

# తెలంగాణ ఉద్యమకారులు సాయి చందు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



తెలంగాణ ఉద్యమకారులు బహుజన నాయకులు కీర్తిశేషులు సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు బహుజన నాయకులు కవి రచయిత గాయకుడు అంతర్జాతీయ స్థాయిలో మహనీయుల సిద్ధాంతాలను తెలంగాణ అవశ్యకతను ఉద్యమ సమయంలో అన్ని సామాజిక వర్గాలను చైతన్యం చేస్తూ ఉద్యమంలోకి వచ్చే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ఇక్కడ మీటింగ్లో ఉన్న అక్కడికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందు ఉండి తగానంతరం ఎక్కడ మహనీయుల విగ్రహాలు నెలకొల్పిన అక్కడికి వచ్చి తన మాట పాటతో ఎంతో స్ఫూర్తిని నింపిన ఒక గొప్ప మహానేత వేద సాయిచంద్ వారి రెండవ వర్ధంతి సందర్భంగా 29/6/2025 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు వారి స్వగ్రామం అమరచింతలో వారి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కనుక బహుజన వాదులు మహనీయుల ఆశాల కోసం కీర్తి చేసిన సాయి చందు చాలా గ్రామాల అంబేత్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి గ్రామంలో యువజన సంఘం నాయకులు గ్రామ యువజన జిల్లా స్థాయిలో ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున వారికి నివారణ అర్పించడానికి మీరందరూ దళిత బహుజన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వివిధ రాజకీయల పార్టీల విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు కదలి రావాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా కమిటీ పక్షాన ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.




# ఈ నెల 30 న చలో పూసుగూడెం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేని కాంగ్రెస్ జిల్లాకు సాగునీరు అందివ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండప్రదానం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేసే కార్యక్రమానికి చర్ల మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు పిలుపునిచ్చారు.ఈ నెల 30 వ తేదీ సోమవారం నాడు పూసుగూడెం గ్రామం వద్ద భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండ ప్రధానం కార్యక్రమానికి వేలాదిగా జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది కార్యకర్తలు,ప్రజలు హాజరవుతున్నారని ఎన్నికల్లో గెలుపుకోసం. అనేక వాగ్దానాలు చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లో విఫలం అయ్యిందని,ప్రజలను మోసం చేస్తూ పథకాల పేరుతో రోజుకో. వి చెపుతూ కాలం గడుపుతున్నారే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.గత ముఖ్యమంత్రి కెసిఆర్ సీతారామ ప్రాజెక్ట్ ద్వారా జిల్లా కు సాగునీరందించాలని నిర్మాణం చేస్తే,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు చుక్క నీరందించకుండా వేరే జిల్లా కు తరలించకపోవడం అన్యాయమని భద్రాద్రి జిల్లాకు సాగు నీరు అందించాలని భవిష్యత్ లో గ్యారెంటీ కార్డు ద్వారా ప్రజలకు వాగ్దానం చేసిన హామీలన్నీ అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని,భవిష్యత్ లో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు తో తగిన బుద్ధి చెబుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.పంజా రాజు.కాకి అనిల్.తడికల బుల్లేబ్బాయి.కట్టం కన్నారావు.ఎస్టి సెల్ కారం కన్నారావు.బీసీ సెల్ వెంకటేశ్వరావు.ఎస్సీసెల్ కొంబత్తిని రాము.యూత్ అధ్యక్షుడు అంబోజి సతీష్.టౌన్ కార్యదర్శి కుక్కడపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ లో నేడే మెగా జాబ్ మేళా.

నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో,
నిరుద్యోగ యువత హాజరు కావాలని తెలిపిన పుట్ట మహేందర్.



మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో సుమారుగా 60 కంపెనీలలో 1000 ఉద్యోగ కల్పనే లక్ష్యంగా నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెగా జాబ్ మేళా కార్యక్రమం ఉంటుందని నియోజకవర్గంలోని ఆసక్తిగల, యువతి యువకులు పాల్గొని ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పుట్ట మహేందర్ కోరుచున్నారు. విద్యా అర్హతలు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ,బీటెక్ చదివిన విద్యావంతులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పివినరసింహారావు జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మందమారి శనివారం కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి జయంతి వేడుకలు మందమర్రి మార్కెట్ సంజయ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించినారు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నూరు నియోజక యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నేరటి వెంకటేష్,రాయబారపు కిరణ్,చిప్పకుర్తి శశిధర్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు భారతరత్న అవార్డు గ్రహీత, తొలి తెలుగు ప్రధాని తెలంగాణ నుండి కూడా మొట్టమొదటి ప్రధాని మంత్రి అని మరియుబహుభాషా కోవిదుడు అని కొనియాడారు. ఆ మహనీయుని కి ఇదే ఘన నివాళి అని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్,చోటు,సూరజ్ కిరణ్,సతీష్,బాచి,చింటూ,శంకర్, రాజ్ కుమార్,రాజేష్,రాజు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శిగాగుడ్ల వెంకటేష్

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా గుడ్ల వెంకటేష్ మూడోసారి సుల్తానాబాద్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గుడ్ల వెంకటేష్మీడియాతో మాట్లాడుతూ , బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన పార్టీ కార్యకర్తలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.నా ఎన్నికకు మద్దతు తెలిపిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి , మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి , నన్ను విశ్వసించి బాధ్యత అప్పగించిన జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ , పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, కామిని రాజేంద్ర ప్రసాద్, వేగోళం శ్రీనివాస్, కొమ్ము తిరుపతి ,బిజెపి పట్టణ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనతో ఎన్నికైనటువంటి ఇతర నాయకులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తాను గతంలో పార్టీ ఆదేశాల మేరకు ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టినట్లు, భవిష్యత్తులోనూ అదే నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ గౌరవాన్ని మరింత పెంచే దిశగా బాధ్యతలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు.పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల ఆశీస్సులతో ముందుకెళ్తానని గుడ్ల వెంకటేష్ అన్నారు.

## ఇందిరమ్మ గ్రామ కమిటీలనురద్దు చేయాలి

ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం ధర్నా

వలిగొండ జూన్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి




అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం వలిగొండ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటలు బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిరిపంగి స్వామీలు డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు అనేక గ్రామాలలో నిరుపేదలకు ఇండ్లు రాలేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు కొన్ని గ్రామాలలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఇండ్లు. మంజూరు చేయడం పట్ల వారు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు వెంటనే అధికారులు స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని విచారణ చేపట్టాలని వారి డిమాండ్ చేశారు భూస్వాములకు 7 8 10 ఎకరాలు ఉన్న వారికి ఇండ్లు మంజూరు చేసి ఇండ్లు లేక రోడ్డు మీద ఉన్న వారికి నేటికి ఇండ్లు మంజూరు చేయలేదని వారు అన్నారు అధికారులు రాజకీయ నాయకుల అధికార పార్టీ నాయకుల కోసమే పని చేస్తున్నారా అని వారి ప్రశ్నించారు లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని వారి డిమాండ్ చేశారు వారు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక ఎంపీడీవో జితేందర్ రెడ్డి కి అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మెరుగు వెంకటేశం కందడి సత్తిరెడ్డి మండల కమిటీ సభ్యులు గాజులు ఆంజనేయులు శీర్క శ్రీశైలం రెడ్డి కవిడే సురేష్ మణెమ్మ దొడ్డి బిక్షపతి రాధర మల్లేష్ నరసింహ పలుసం స్వామి గూడూరు చిన్న బుచ్చిరెడ్డి దయ్యాల మల్లేశం ఇందిరా లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 28:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలోని మ్యాదరి అరుణ భర్త యాదగిరి క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్నందున వారికి మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 5,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, పార్టీ ,మాజీ ఎంపీటీసీ , కోదాస్ సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నర్సాపూర్ కాన్స్టెన్సీ అధ్యక్షులు శ్రీ బొడ్డు సుధాకర్ , అంబేద్కర్ యువజన అధ్యక్షులు శ్రీ నీరుడు సుకుమార్ , మేదరి ముత్యాలు,మేదరి సత్యనారాయణ,పిట్ల నవీన్, కుమ్మరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ 8వ ఓపెన్ టైక్వాండో నేషనల్ లో సత్తా చాటిన నల్లగొండ టైక్వాండో క్రీడాకారులు..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 28




హైదరాబాద్ 8వ ఓపెన్ టైక్వాండో నేషనల్ లో సత్తా చాటిన నల్లగొండ టైక్వాండో క్రీడాకారులు...విన్నర్ వరల్డ్ టైక్వాండో యూనిస్ కమల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన టైక్వాండో క్రీడాకారులు... 4 బంగారు పతకాలు,6 రజత పతకాలు,13 కాంస్య పతకాలు మొత్తం 25 పథకాలతో చరిత్ర సృష్టించిన నల్లగొండ వాసులు...25 పథకాలు సాధించడం నల్లగొండ జిల్లాకే గర్వకారణమని వీరి విజయం పట్ల విజేతలకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు...

## జూన్ 30 న చలో పూసుగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజా గొంతుక జూన్ 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు,అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టు కలవ ద్వారా సాగునీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అందించాలని కోరుతూ.ఈ జిల్లాకు అందించకుండా ఎగువ ప్రాంతాలకు తరలించడాన్ని నిరాకరిస్తూ జూన్ 30న జరుగు చలో పూసగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రజలు కోరారు.శనివారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు ములకలపల్లి మండలం,పూసగూడెం వద్దకు హెలికాప్టర్ లో వచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ హంగు ఆర్భాటాలతో ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు ఒరిగిందేమీ లేదని,సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందడం లేదని అన్నారు,ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనం అని ఎద్దేవ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు అందించిన తర్వాతే మిగులు నీళ్లను వేరే ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శనగ పాటి సీతారాములు,పుష్పాల చందర్ రావు,సున్నం బాబురావు,ఐతం రాజు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కనగర్తి లో గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




గీత కార్మికుల రక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కవచం కిట్ల శిక్షణ కార్యక్రమం ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో సుల్తానాబాద్ ఎక్సైజ్ మరియు పెద్దపల్లి బిసి కార్పొరేషన్ అధికారి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్లుగా జాగిరి అంజి గౌడ్ మూల మల్లేశం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ గీతా కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం గీతా కార్మికులు కాటమయ్య రక్షణ కోసం కిట్ ఉపయోగించి తాడిచెట్టు ఎక్కి ప్రమాదం జరగకుండా ఏ విధంగా కాపాడుకోవచ్చును డెమో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గీత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గీతా కార్మికులకు ఎంతో ఉపయోగంగా ఉందని దీన్ని ఉపయోగించి గీత కార్మికులు తమ ప్రాణాలు పోకుండా కాపాడుకోవచ్చని దీని అందించిన ప్రభుత్వానికి మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బీసీ వెల్ఫేర్ అధికారులకు ఎక్సైజ్ అధికారులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్ డబ్ల్యు ఓ కీసరి శంకర్, ఎక్సైజ్ ఎస్సై రాజు, స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు తోట రవి గౌడ్ , ఓదెల గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్షల సంఖ్యలో రామ నామాలను లిఖించిన వసుందర సన్మానం

ప్రజా గొంతుక గజ్వేల్



ఈ ఊరుకులు పరుగుల జీవన ప్రపంచంలో కూడా సమయాన్ని వృథా చేయకుండా రామ నామమే ప్రాణమని గత కొన్ని సంవత్సరాలనుండి లక్షల సంఖ్యలో రామ నామాలను గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ పిలుపు మేరకు తొగుట మండలం కాన్గల్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు వసుంధర లక్షల సంఖ్యలో రామానామాలు లిఖించి సంస్థ అధ్యక్షులు పుస్తకాలను రామరాజుకు అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు శాలువా కప్పి భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను అందజే ఘనంగా సన్మానించారు. సమయాన్ని వృథా చేయకుండా రామ నామాలను లిఖించడం అందరికీ సాధ్యం కాదన్నారు. కృషి పట్టుదల, అకుంటిత దీక్ష ఎంతో అవసరం అన్నారు. శాశ్వతమైనది రామ నామం ఒక్కటే అన్నారు

## ఆదరణ సేవా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



జ్ఞాపకార్థం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు కీర్తిశేషులు వంటిపల్లి జగన్మోహన్ రావు జ్ఞాపకార్థ సందర్భంగా వారి సతీమణి సత్యవతి వారి కుమారుడు కోడలు వంటిపల్లి సుధాకర్ రజిత వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన సత్యవతి సుధాకర్ రజిత కి ప్రత్యేక ధన్యవాదాలు జగన్మోహన్ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 జూన్ 2025

# దేశ వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్విడుదల

**ప్రజా గొంతుక బాలానగర్**




బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తూ కట్టు బానిస లు చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చెయ్యాలని జులై 09 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలని పారిశ్రామిక కార్మికులు, జిహెచ్ఎంసి కార్మికుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలోని సంఘటిత రంగమైన కార్మికులు, అసంఘటిత రంగమైన కార్మికులు,నా స్కీం వర్కర్లు వ్యవసాయ కార్మికులు,రైతు కూలీలు సమస్త కార్మిక వర్గం ఐక్యం కావలసిన సమయం జులై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు.9 కేంద్ర బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గగ బడా కార్పొరేట్ లకు దేశాన్ని తాకట్టు పెట్టాలనే ఉద్దేశంతో చట్టాలలో మార్పులు తెస్తూ బడా కార్పోరేట్లకి అనుకూలమైన విధంగా చట్టాలను మార్చుతూ దేశా కార్మిక వర్గాన్ని బానిసలుగా చేయడమే కేంద్ర ప్రభుత్వ వైఖరి లా కనిపిస్తుంది. 44 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోల్డ్ తెస్తూ బడా కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసే విధంగా చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. శ్రమ దోపిడి గురవుతున్నాను శివకుదగ్గ వేతనం కావాలని అడిగే అవకాశం లేకుండా చట్టంలో మార్పు తెస్తున్నారు. కార్మికులందరూ ఐక్యంగా యూనియన్ పెట్టుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాలని అనుకుందామంటే యూనియన్ పెట్టుకోకుండా చట్టాలను తెస్తున్నారు. యజమానికి కార్మికుడ్ని తనకు వచ్చినప్పుడు ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం చేస్తూ చట్టం చేస్తున్నారు ఇలాంటి లేబర్ కోడ్లు యాజమాన్యాలను బతికించడమే తప్ప కార్మికుల నట్టేట ముంచేయడమే ఈ దేశ వ్యాప్త సమ్మెతో బిజెపి కేంద్ర ప్రభుత్వం అహంకారాన్ని తిప్పికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, లక్ష్మణరావు, మోహన్,నాగరాజు, మూర్తి,లక్ష్మి,అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

ప్రజా గొంతుగా జూన్ 28 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి:గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు తక్షణమే అందజేయాలని కోరుతూ టియుసిఐ అనుబంధ సంఘ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ములకలపల్లి మండల కేంద్రంలో ఎంపిడిఒ రేవతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్,ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ లు మాట్లాడుతూ.గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నుంచి మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని,అరకొర జీతాలతో బతుకు లీడుస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు ప్రతినెల సక్రమంగా అందజేయకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఎకౌంట్లో జమ చెస్తామని ప్రకటించి ఇవ్వట్లేదని,మూడు నెలలు అయినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు కార్మికులకు జీతాలను వారి వ్యక్తిగత అకౌంట్లలో జమ చేయలేదని అన్నారు.కొన్ని గ్రామపంచాయతీలలో కార్మికులకు జీతాలు పెండింగ్లో ఉన్నాయని,అడ్డ మీద కూలీలకు ఇస్తున్న వేతనం కూడా పంచాయితీ కార్మికులకి ఇవ్వని స్థితి ఉన్నదని విమర్శించారు.గొర్రె తోక బెత్తడు అన్న చందంగా ఉన్న జీతాలను కూడా సక్రమంగా నెల నెల ఇవ్వకపోవడంతో పంచాయితీ కార్మికులు వారి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉన్నదని,తక్షణమే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగస్తుల మాదిరిగానే వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని,పెండింగ్లో ఉన్న జీతాలను కూడా తక్షణమే అందజేయాలని వారు కోరారు.2025 జూలై 9 న దేశ వ్యాపితంగా కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు కూడా పాల్గొంటున్నారు అని,కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను యధస్వేచ్ఛగా అమలుకు పూనుకున్నాయి అని ఆరోపించారు.29 కార్మిక చట్టాలను నవీకరిస్తున్నామనే పేరుతో గతంలో పోరాడి సాధించిన హక్కును హరిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందని వీటి అమలును నిలిపివేయాలని,కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని,ఈపీఎఫ్ పెన్షన్ 9 వేలు ఇవ్వాలని,స్కీం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు,కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ ని రెగ్యులరైజ్ చేయాలని.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని,మోటార్,హమాలీ వర్కర్స్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రైతాంగానికి కనీస మద్దతు ధరను ఇవ్వాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించరాదనే డిమాండ్లతో కార్మిక వర్గం ఒక రోజు సమ్మె చేసి,నిరసన తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయితీవర్కర్స్ యూనియన్ పాల్వంచ ఏరియా నాయకుడు కోంద్రు శ్రీను,వర్కర్స్ గడ్డం నాగరాజు,కొర్సా వెంకటేష్, కుంజా నగేష్,ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ,పరిగి పట్టణంలో ఏర్పాటుచేసిన పరిగి పట్టణమరియు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు ఎంజీఆర్ వినోద్ కుమార్ రెడ్డి, కోఅబ్జర్వర్,రామ్ శేటి నరేందర్ గార్లతో కలిసి పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందని,నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాల్లో పార్టీ అధ్యక్షులుగా పనిచేసేందుకు నాయకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్ల నుంచి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు.పార్టీలో కష్టపడే వారికి సముచిత స్థానం కల్పించి వారి గెలుపునకు కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో అందరినీ కలుపుకొని పోవాలని సూచించారు.మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఘన నివాళి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.దేశ ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి ఒకే ఒక్క తెలుగువాడు పీవీ నరసింహారావు అని గుర్తు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అనేక సేవలు అందించారని, మనందరం ఎంతో గర్వించాల్సిన విషయమని గుర్తు చేశారు.విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు.దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలుపరిగి మండలం సయ్యద్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేగల యాదయ్య, భూమని కుమార్, బ్యాగరి రామచంద్రయ్య, చౌదూరి కృష్ణయ్య, సుంకరి వెంకటయ్య, వి శ్రీనివాస్, మాలి గారి జంగయ్య, చాకలి రాములు, చాకలి సురేందర్,వారితో వీరితోపాటు 20మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వారికి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభం

రైతుల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ముందడుగు:కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరస్వతిగూడా గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు ప్రారంభించారు. ఇందులో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య, టి పి సి సి.ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:-దేశంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించడంతో వంట నూనెలలో స్వయం సమృద్ధిని సాధించవచ్చు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని తెలిపారు. కార్యక్రమం లక్ష్యాలు:ఆయిల్ పామ్ సాగు విస్తరణ,దేశీయంగా వంట నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధి,రైతులకు ఆదాయవృద్ధి,పర్యావరణ పరిరక్షణతో కూడిన సాగు.చేపట్టిన చర్యలు:ఆయిల్ పామ్ మొక్కల నాట్లు,ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు,రైతులకు శిక్షణ,అవగాహన కార్యక్రమాలు,అవసరమైన సబ్సిడీలు,మద్దతు నిధులు అందజేత.ఈ కార్యక్రమం ద్వారా మహేశ్వరం నియోజకవర్గం రైతులకు ఆర్థికంగా నూతన దిశను చూపుతుందని నేతలు తెలిపారు.



# నర్సాపూర్ పుర పాలక సంఘం అభివృద్ధికిప్రభుత్వంకృషి చేస్తుంది

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక : నర్సాపూర్

పురపాలక సంఘం లోని పలు వార్డులలో సంబంధిత పురపాలక సిబ్బందితో కలిసి శనివారం కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృతంగా పర్యటించారు వార్డులలో సమస్యలు ప్రజారోగ్యం,పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ,ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని వార్డులలో పర్యటిస్తూ శానిటేషన్ సిబ్బందికి,మున్సిపల్ అధికారులకు ,పట్టణ ప్రజలకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో మున్సిపల్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని,ఎక్కడ బడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటికీ చెత్త బండి వచ్చినప్పుడు తడి పొడి చెత్త వేరు చేసి అందించాలని అయన తెలిపారు. వివిధ షాపుల యజమానులు మున్సిపాలిటీలో కాళిగా ఉన్న స్థలాలలో చెత్త వేయరాదని తప్పని సరిగా మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా నర్సాపూర్ మున్సిపాలిటీ నీ తీర్చి దిద్దే విధంగా ప్రజలు అధికారులు భాగస్వాములై ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ అనేది వైన్ షాపులనుండే మొదలుకవలన్నారు వార్డులలో చేపట్టవలసిన కార్యాచరణ పై ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వా నికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జింకల బారినుండిపంట పొలాలను కాపాడండి..

చాగాపురం, వల్లూరు గ్రామాల ప్రజలు...
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలకుసంబంధించినచాగాపురంమరియు వల్లూరుగ్రామాలశివారు లోని పంట పొలాలలో జింకలుసాయంత్రం,రాత్రివేళలలోపంటపొలాలలోసంచరిస్తూ,పంటలనుతిని,తొక్కులాడుకుంటూరైతులకునష్టంచేస్తున్నాయి. అటవీశాఖఅధికారులు చొరవతీసుకొని జింకలబారినుండిరైతులపంటపొలాలనుకాపాడాలనివల్లూరు,చాగాపురంగ్రామాలప్రజలుఅటవీ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

.... గోంగుపల్లిశ్రీపాల్ బజరంగ్ దళ్ చేవెళ్ల
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ చేవెళ్ల విశ్వస్య మాతరః సర్వసుఖప్రదఃలిగోమాత సకల దేవతా స్వరూపం. ఒక గోవును పూజించనంతమాత్రాన ముక్కోటి దేవతలను పూజించి నంతా ఫలితము వస్తుంది యజ్ఞ యాగాదులు. దేవీ దేవత ప్రతిష్ఠలు చేసినప్పుడు ముందుగా గోవుపూజ చేసి ప్రారంభించుతాం . పంచ గవ్యాధి వాసానికి. గోవు పాలు. గోవు పెరుగు. గోవుమూత్రము. గోవుపేడ. గోవునెయ్యి వాడుతాము. భగవద్బంధువులందరికీ తీర్థముగా ఇస్తాము. మన హిందూ బంధువులము అందరము కలిసి గోవులు కళేబరములకు గురికాకుండా గోవులను రక్షించుకుందాం. గోవులను కాపాడుకుందాం. గోశాలలు నిర్మిద్దాం. సకల దేవత అనుగ్రహం పొందుదాం. సీ,,గోమాత ముఖమును- పావనమని యెంచి, పూజలో నరించిన- పుణ్యమబ్బు, పూమాల వేసి- పూజించనంతనే, ముక్కోటి దేవుళ్ళు- ముందు నిలుచు, పాదములకు గంధ- పరిమళాలొ సగిన, వరములందించును- వాంఛ ధీర, నుదుట కుంకుమ- పస్పునొనరంగ దిద్దిన, సిరులను కురిజించు- శీఘ్రముగాను, తే,,అతివళ్ళందరి కారాధ్య- మవనీయందు, అట్టి గోమాత వర్ణించు- టలవి గాదు, ప్రేమతో సేవ చేసిన- పీడలలొదులు, భక్తితో పూజ చేసిన- ముక్తి కలుగు, జై గోమాత జై జై గోమాత.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఫోర్త్ ఎస్టేట్‌పై ఫ్యాక్షన్ దాడి

మహా న్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ శ్రేణుల దాడి జర్నలిస్టుల సంఘాల నాయకులు రాఘవేందర్ గౌడ్, నరేష్, నరసింహారెడ్డి తీవ్ర ఖండన ఫోన్ వినిపింపుల వార్తలపై కక్షతో దాడి ప్రజాస్వామ్యంపై తూటా విసిరినట్లే ు మీడియా గొంతు నొక్కే కుట్ర : విలేకరుల సంయుక్త స్పందన షాద్‌నగర్, జూన్ 28 ( ప్రజా గొంతుక)



తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా సంచలనం రేపిన ఫోన్ వినిపింపు వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చిందన్న కక్షతో, బీఆర్ఎస్ కార్యకర్తలు హైదరాబాద్‌లోని ప్రముఖ టీవీ చానల్ మహా న్యూస్ కార్యాలయంపై దాడికి పాల్పడిన ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక మీడియా సంస్థపై కాదు, సమాజానికి సేవ చేసే నాల్గవ స్థంభంపై (ఫోర్త్ ఎస్టేట్) జరిగిన నేరమని తెలంగాణ జర్నలిస్టుల సంఘాల నాయకులు వ్యాఖ్యానించారు.ఈ దాడిని తీవ్రంగా ఖండించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, “సత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినందుకే మీడియాపై దాడి జరిగింది. ఇది అసహన రాజకీయాల ఫలితం. ఫోన్ వినిపింపుల వ్యవహారాన్ని సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన మహా న్యూస్ తన పాత్రను నిబద్ధతతో నిర్వహించింది. అలాంటి సంస్థపై దాడికి దిగడమంటే, అప్రజాస్వామిక ధోరణికే పరాకాష్ట” అని మండిపడ్డారు.షాద్‌నగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, “ఇది జర్నలిస్టులపై కాదు, ప్రజలపై దాడి. సమాచారం అందించే వ్యవస్థను అణచివేయాలనే కుట్రే ఇది. మీడియా గొంతు నొక్కే ప్రయత్నాన్ని ప్రజలు సహించరు,” అని తెలిపారు.దాడిని సీనియర్ జర్నలిస్టు నరసింహారెడ్డి తీవ్రంగా ఖండిస్తూ, “భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేయాలనే చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతాయి. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇకనైనా మీడియా సంస్థల భద్రతపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి,” అని హెచ్చరించారు.ఇదే అంశంపై పత్రికా వర్గాలు స్పందిస్తూ, “ఇలాంటి చర్యలను ఏకగ్రీవంగా నిరసించాలి. అన్ని మీడియా సంస్థలు, విలేకరులు ఐక్యంగా మద్దతుగా నిలవాలి. ఇది ప్రజల వాణిపై దాడి, అంటే ప్రజాస్వామ్యంపై తూటా విసిరినట్లే,” అని స్పష్టం చేశాయి.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం.

హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 28 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో రైతులకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి, అని అన్నారు కానీ ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చిందని మండిపడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఆగమాగం అయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. హాస్టల్లో మంచి పోషకాహారం,విద్యా వ్యవస్థలో మార్పులు, పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోటుబుక్కులు, విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నియమించడం, అలాగే పెంకుటిల్లు, గుడిసెలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయడం, శివంపేట మండల పై ప్రత్యేక దృష్టి, అలాగే తాండాలలో ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూస్తానని ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మండల పాక్స్ చేర్మెన్ చింతల వెంకటరామిరెడ్డి, గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి లో లక్ష్మీకాంతం,కమలా పూల్ సింగ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు దావూద్, వారాల గణేష్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# కార్మిక వ్యతిరేక విధానాలపై జులై 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశవ్యాప్తంగా ఒక రోజు సమ్మె నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ అనుబంధ సింగరేణి సంఘాలు మరియు టీబీజీకేఎస్ ప్రకటించాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ‘శేషగిరి భవన్’లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా అడిగితే పెట్టట్లేదు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ నాయకులు త్యాగరాజన్, సీఐటీయూ రాజిరెడ్డి, టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఈ సమ్మెకు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు: కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి బీజేపీ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చిందని కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కొత్త కోడ్‌లు కార్మికుల హక్కులను హరిస్తాయని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు ఉండదని, బార్గెయినింగ్ చేసుకునే అవకాశం కూడా ఉండదని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగానే ఈ టోకెన్ సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి కార్మిక వ్యతిరేక, పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. ఈ సమ్మె ఒక హెచ్చరిక సమ్మె మాత్రమేనని, అవసరమైతే దీర్ఘకాలిక పోరాటం చేయడానికి కూడా కార్మిక వర్గం సిద్ధంగా ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఇది కేవలం జీతాల కోసం చేస్తున్న సమ్మె కాదని, కార్మికుల బతుకుదెరువు, భద్రత, సంక్షేమం కోసం చేస్తున్న సమ్మె అని కాపు కృష్ణ అన్నారు. కార్మిక వర్గంలో చైతన్యం తీసుకురావడమే ఈ సమ్మె ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఈ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దాదాపు 50 కోట్ల మంది కార్మికులు, రైతులు, రాజకీయ పార్టీలు ఈ సమ్మెలో పాల్గొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పీఎఫ్ (ప్రావిడెంట్ ఫండ్)లో 50 శాతం ఓట్లు సాధించిన వారికి మాత్రమే గుర్తింపు సంఘం ప్రాధాన్యత లభించడం వంటి అంశాలపై కూడా ప్రెస్ మీట్‌లో చర్చించారు.ఈ సమ్మె ప్రజల సంక్షేమం, భద్రత, బతుకు తెరువును కాపాడటానికి ఉద్దేశించినదని నాయకులు పునరుద్ఘాటించారు.



# బస్సు నడిపించండి ప్రభో..!

నందిగామ మండల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం సమర్పించిన గ్రామ యువత
రంగారెడ్డి, జూన్ 28 (ప్రజా గొంతుక)

నందిగామ మండల పరిధిలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతూ, స్థానిక యువకులు షాద్‌నగర్ ఆర్టీసీ డిపోను సందర్శించి డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేశారు.నర్సప్పగూడ, బండోనిగూడా, బుగ్గోనిగూడ, చేగురు, అంతిరెడ్డిగూడ తదితర గ్రామాల ప్రజలకు కనీస రవాణా సదుపాయాలు లభించక విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్రఇబ్బందులు,ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతూ గ్రామ యువత, నాయకులు కలసి డిపోను సంప్రదించారు.వినతిపత్రం అందుకున్న డిపో మేనేజర్ ఉష స్పందిస్తూ, గ్రామాల పరిస్థితిని సమీక్షించి తగిన ఏర్పాట్లు చేయనున్నట్టు హామీ ఇచ్చారు. డిపో సిబ్బందితో చర్చించి షెడ్యూల్ రూపొందించి త్వరలో బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలనే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# 3 లక్ష 40వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే అందజేశారు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 28 (ప్రజాగొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండల పరిధిలోని తప్పెట్లమర్సు గ్రామానికి చెందిన చాకలి సరోజమ్మ భర్త బజారన్న మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 3 లక్షల 40వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.





# పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో..తెలుగుజాతి గర్వకారణమైన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్, అల్కాపురిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన దూరదృష్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలను స్మరించుకున్నారు. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమైన నేత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా మహాసభను జయప్రదం చేయండి .

ప్రజా గొంతుక / హత్నూర :



హత్నూర మండలంలోని దౌల్తాబాద్ ప్రైమరీ స్కూల్ గ్రౌండ్లలో ఏఐటియుసి 4వ జిల్లా మహాసభల కరపత్రము శనివారం విడుదల చేశారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికుల శ్రమను బిజెపి పరిపాలకులు కార్పొరేట్ శక్తులు దోచుకోవడమే కాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం మానవజాతి మనుగడను దెబ్బ కొట్టే విధంగా పరిశ్రమల యజమానులకు అనుకూలంగా 44 చట్టాలను రద్దుచేసి అని మండిపడ్డారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు జులై 27న సంగారెడ్డి లో జరిగే 4వ మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజల మనోభావాలని దెబ్బ కొట్టే విధంగా నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నాడని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ మధ్యాహ్న భోజన కార్మికులు డి మమత నిర్మల మంగలి శోభ వీ చంద్రకళ వి సంతోష మమతా తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 జూన్ 2025

# టిజిఎస్పిసిడిఎల్ సీఎండీ ముషరాఫ్ ఫరూకిని కలిసిన బీజేపీ కార్పొరేటర్లు

సమస్యల పరిష్కారానికి వినతిపత్రం. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

:బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్,ఆకుల శ్రీవాణి,మహేందర్ టి జి ఎస్ పి సి డి ఎల్ సిఎండి ముషరాఫ్ ఫరూకి ని కలిసి పలు ప్రజాసంబంధిత సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మాట్లాడుతూ %-% రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో అనేక మంది లబ్ధిదారులకు పథకాలు అందడంలేదని తెలిపారు.ముఖ్యంగా సిజిజి సాఫ్ట్‌వేర్ లోపాలు,శాఖల్లో టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఈ సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు.అలాగే,3 ఫేస్ కన్వర్షన్ పనులు, కొత్త విద్యుత్ దండల (కరెంటు పోల్స్) ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి మరియు టి జి ఎస్ పి సి డి ఎల్ మధ్య సమన్వయ లోపం కారణంగా చెట్ల కొమ్మలు కత్తిరించిన తర్వాత గ్రీన్ వేస్ట్ తొలగించకుండా పడేయబడుతున్నదనీ,ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు.ఇంకా, ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత టి జి ఎస్ పి సి డి ఎల్ స్వీకరించాలని స్పష్టంగా తెలిపారు.కార్పొరేటర్ల వినతులను సానుకూలంగా స్వీకరించిన సిఎండి ముషరాఫ్ ఫరూకి,తక్షణమే ప్రత్యేక అధికారిని ద్వారా నివేదిక తెప్పించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# నిర్దవెల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి

డిపో సీఐకి వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు, నాయకులు
షాద్ నగర్, జూన్ 28 (ప్రజా గొంతుక)



కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం వారు షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషను కలిసిన అనంతరం డిపో సీఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం నిర్దవెల్లి, శ్యామ్‌రావు తండా ప్రాంతాలకు ఏ బస్సు సదుపాయం లేకపోవడం వల్ల విద్యార్థులు, ప్రయాణికులు లేమామిడి వరకు మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా షాద్‌నగర్‌కు చదువుకోడానికి వెళ్లే విద్యార్థులు రోజూ ఉదయం, సాయంత్రం ఈ కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, ఉదయం 8:00 గంటలకు నిర్దవెల్లి నుంచి, సాయంత్రం 4:00 గంటలకు షాద్‌నగర్ నుంచి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అవసరమైన సర్వేలు చేసి త్వరలో బస్సు ఏర్పాటు చేయాలని కోరుతూ డిపో సీఐకి వినతిపత్రం అందజేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి బస్ డిపో ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.వినతిపత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు అవ్వారి ఉమాపతి, నాగరాజు, ఎండి ఆమేర్, శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘాల తరఫున నాయకులు కూడా వినతిలో పాల్గొన్నారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా పి.దేవేంద్ర గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

పేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల పంపిణీ.కార్మికులకు కనీస వేతనాల అమలు.
నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు.తుక్కుగూడలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహేశ్వరం%-%కందుకూరు 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఎస్‌విజె కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహాసభలో మండల స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పి.దేవేంద్ర గౌడ్ మండల కార్యదర్శిగా,డి.బ్రహ్మచారి మండల సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.అంతేకాకుండా 21 మంది కౌన్సిల్ సభ్యులు,9 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు.మహాసభలో పలు కీలక తీర్మానాలు చేశారు. ముఖ్యంగా:పేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల పంపిణీ,కార్మికులకు కనీస వేతనాల అమలు,నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు,తుక్కుగూడలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు.ఈ తీర్మానాలను రాబోయే మూడేళ్ల కాలంలో అమలు చేయాలనే సంకల్పంతో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.మహాసభలో తీసుకున్న తీర్మానాలను అమలు చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు.జిల్లా నాయకత్వం అందించిన సహకారానికి మహాసభ తరఫున అభినందనలు తెలిపారు.

# నడిగడ్డ తండాలో ఘనంగా హాథీరామ్ బాబా జయంతి వేడుకలు..

పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,మాజీ ఎంపీ రవీందర్ నాయక్
శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 28 ( ప్రజాగొంతుక) :



మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో జరిగిన శ్రీ హాథీరామ్ బాబా జయంతి వేడుకలలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్, జగన్ నాయక్, ఎస్ పి.నాయక్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హథీరామ్ బాబా, అయోధ్యకు చెందిన ఒక సాధువు, ఆయన తిరుమలకు తీర్థయాత్రకు వచ్చి, వేంకటేశ్వర స్వామి భక్తుడిగా మారారు. ఆయన తిరుమలలోనే ఒక మఠాన్ని స్థాపించి, అక్కడే నివసించారు. హథీరామ్ బాబా భక్తి, నిస్వార్థ సేవలకు ప్రసిద్ధి. ఆయన మరణానంతరం, ఆ మఠం హథీరామ్ బాబా మఠం అని పిలవబడింది అని ఆయన చెప్పారు. హథీరాంజీ బాబా కీ శే 1200 కాలంలో ఉత్తర భారతదేశం నుండి వచ్చిన రాథోడ్ రాజ్య స్థాపకుడు బుద్ధదేవుడి అంశంతో పుట్టిన శ్రీ బుద్దా గోనే మహారాజ్, గొనెంద్ర దేవుడు, గొనెంద్ర స్వామి కొడుకె ఈ హథీ రామ్ తిరుమలకు వచ్చిన భక్తుడు. ఇతడు స్వామివారితో పాచికలాడేంత సన్నిహిత భక్తుడని కథనాలున్నాయి. పాచికలాటలో వెంకటేశ్వరుడు ఓడిపోయాడని అందుకే తిరుమలలో హథీరాంజీ మఠం, ప్రధాన ఆలయం కన్నా వంద మీటర్ల ఎత్తులో ఉన్నదని ఒక కథనం ఉందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ రావు, దామోదర్ రెడ్డి మరియు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, శంకర్ నాయక్, గోపి నాయక్, రెడ్యానాయక్, రాఘవేంద్ర, కృష్ణ నాయక్, లక్ష్మణ్ నాయక్, లకపతి నాయక్, పీర్య నాయక్, హరి నాయక్, మోహన్ నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోమంచి భవిష్యత్తు.

పాఠశాల తరగతి గదుల కోసం కృషి చేస్తా.విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ.
హాజరైన రిటైర్డ్ ఎస్పీ మల్లారెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 28:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని రిటైర్డ్ ఎస్పీ మల్లవరం మల్లారెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సికింద్రాబాద్ కు చెందిన మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో 350 మంది విద్యార్థులకు నోటుబుక్కులు, కంపాక్స్ కిట్లను రిటైర్డ్ ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు, యోగ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. మల్లారెడ్డి మాట్లాడుతూ దొంతి పాఠశాలలో గత 48 సంవత్సరాల కిందట చదువుకున్నానని గుర్తు చేశారు. పాఠశాలలో డైనింగ్ హాల్ లో ఫ్లోరింగ్, ప్రహారీ గోడకు గ్రామస్తులు, గ్రామ పెద్దల సహకారంతో పాటు కలెక్టర్ నిధులనుండి అలాగే ఎన్ఆర్జిఎస్ ద్వారా పాఠశాల నూతన నిర్మాణం చేశామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు పాఠశాలలో గదుల కొరత సమస్యతో పాటు మరుగుదొడ్ల సమస్య కూడా పరిష్కారం చేస్తానన్నారు. జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పొందిన ఎనిమిదో తరగతి కోదాస్ కిరణ్, అలాగే యోగాలో రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపిక అయిన అనిత, శ్రావ్యను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి లక్ష్మి కాంతారావు, మాజీ సర్పంచ్ పణ్ణి శశాంక్ శర్మ, సత్యనారాయణ, ఎర్కక వెంకటేష్, భావనగారి శ్రీనివాస్, ఎల్ఐసి శ్రీనివాస్, మోహన్ గౌడ్, వెంకటరెడ్డి, ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో...

శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర...
పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ స్థానిక నాయకులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 28 ( ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాంనగర్ కాలనీ లో గల ఆర్ఎస్ బ్రదర్స్ షో రూమ్ వద్ద జాతీయ ప్రధాన రహదారి పై ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ మియాపూర్ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఇస్కాన్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముడి నామస్మరణతో నగరం పులకరించింది. జగన్నాథ రథయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మికతను ద్విగుణీకృతం చేసింది. జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా సాగింది. హరే కృష్ణ.. హరే రామ భజనలు, నృత్యాలతో భక్తులు పారవశ్యం చెందారు అని వివిధ దేశాల ఇస్కాన్ భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. వివిధ మఠాల పెద్దలు పాల్గొని కృష్ణ భజనలు, కీర్తలను ఆలపించారు. కోలాటాలు, నృత్యాలు చేస్తూ రథ యాత్ర కొనసాగిందని ఎమ్మెల్యే తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్రపు గంగాధర్ రావు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కమిటీలు

కల్వకోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మహేశ్వరం మండలం తూప్రాకుర్దు, కల్వకోల్ గ్రామాలలో క్లస్టర్,కందుకూరు మండల్ కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ మరియు క్లస్టర్ సభ్యులు యస్ రాంరెడ్డి,యండి ఖాజామోనొద్దీన్, ఎన్ కృష్ణా రెడ్డి, అనిల్ సందర్శించి, గ్రామ నాయకులతో కలిసి పార్టీ విధివిధానాలపై, గ్రామ కమిటీ ,బూత్ కమిటీ , ఇందిరమ్మ కమిటీ , మహిళా కాంగ్రెస్ కమిటీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణం పలు వివరాలు,అలాగే గతం లోని స్థానిక ఎన్నికల ఫలితాలు మరియు జరగబోయే స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ ప్రకారం పోటీచేయబోయే అభ్యర్థుల వివరాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది.అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మైనార్టీ నాయకులు మహమ్మద్ గాయస్, మహమ్మద్ ఇలియాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోల్లూరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు యండి ఆదిల్,తిర్మల్ జంగయ్య,కమిటీ సభ్యులుఅశోక్,రమేష్,రవికుమార్,బొజ్జ కిష్టయ్య, గోపాల్ రెడ్డి,పోచయ్య,బావయ్య,యాదయ్య,పోలేపల్లి శ్రీనివాస్, పస్లాది హరికృష్ణ, ఇందిరమ్మకమిటీ సభ్యులు, గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ దామర్లపల్లి రాజు, సాయి కిరణ్, యండి మిస్కిన్ భాష, నేదునూరు పర్వేజ్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# 'స్వేచ్ఛ'..వెళ్లి'పోయింది'!!

**అనుమానాస్పదంగా.. 'టీవీ యాంకర్'..'హత్యా..ఆత్మహత్యా'.!?**

**సహజీవన సహచరుడి 'అదృశ్యం'.? నివ్వెరపోయిన 'తెలుగు మీడియా'**

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

"తెలంగాణ మీద అంత పాయిరం ఉన్న 'స్వేచ్ఛ' తన 'బతుకు' మీద లేక అర్ధాంతరంగా తన 'గొంతు'ను శాశ్వతంగా పూడ్చేసి వెళ్లి'పోయింది.. సమాజానికి 'అనుమానాస్పదంగా.."

## 'స్వేచ్ఛ' లేకుండా వెళ్ళి'పోయింది.!

ప్రముఖ టీవీ చానల్‌లో న్యూస్ యాంకర్‌గా పని చేస్తున్న స్వేచ్ఛ వొటార్కర్ (40) మృతి చెందారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు జవహర్‌నగర్‌లోని షాలం లతా నిలయంలోని పెంట్‌హౌసలో నివాసముంటున్న స్వేచ్ఛ చనిపోయారంటూ పోలీసులకు శుక్రవారం రాత్రి 9.20 గంటల సమయంలో సమాచారం అందింది. ఈ మేరకు అక్కడికి వెళ్లి చూడగా.. స్వేచ్ఛ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారని పోలీసులు తెలిపారు. రాత్రి 8.30 గంటల సమయంలో ఆమె చనిపోయి ఉంటారని ప్రాథమికంగా అంచనా వేశారు.ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. గతంలో తన తల్లిదండ్రులు శ్రీదేవి, శంకర్‌తో కలిసి పార్సిగుట్టలోని వైఎస్ఆర్ పార్కు సమీపంలో నివాసమున్న స్వేచ్ఛ.. గత నాలుగేళ్లుగా కూతురు(14)తో కలిసి వేరుగా ఉంటున్నారు. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. స్వేచ్ఛ మృతిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తెలిపారు.

## 'అనుమానాస్పదంగా..?

ఏంటి స్వేచ్ఛ ఇలా చేసావ్.? ఇలా చేయకుండా ఉండాల్సింది.! తొందరపడ్డావ్.? అని..ఈ సోది ముచ్చట్లు ఆపి సమాజం, సమాజం నుండి వచ్చే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలి అవగాహన కలిగిన అమ్మాయి, స్వేచ్ఛగా జర్నలిజంలో ఉన్న స్వేచ్ఛ చనిపోయిన తీరు,దాని వెనుకాల ఉన్న నిజాలు... ప్రశ్నించకుండా ఆమె ఆత్మహత్య చేసుకుంది అని జరుగుతున్న 'సానుభూతి ప్రచారం విచారకరం'.!అసలు అది ఆత్మహత్యా.? హత్యా.? అని తేల్చాల్సిన సమయమిది.'మోకాళ్ళ వరకు కూర్చుని ఉండే స్థితిలో ఉరి పడిన విధానం..ముక్కు నుండి రక్తం కారిన తీరు..ఉరి వేసుకున్నప్పుడు సహజంగా బయటకు రావాల్సిన నాలుక.. కనపడకపోవడం..మరణించడానికి బలమైన కారణాలు ఏంది.? అనేది విచారణకు డిమాండ్ చేయాల్సింది పోయి.. నాలుగు సానుభూతి ముచ్చట్లు పెట్టడం 'జర్నలిస్టు'లపై జనాలకెంత సామాజిక బాధ్యత ఉందో అర్ధమవుతోంది.!

## సహజీవన సహచరుడే..

'టీ-న్యూస్ యాంకర్'.. స్పెషల్ కరస్పాండెంట్ స్వేచ్ఛ(40) బలవంతంగా ఎందుకు ప్రాణం తీసుకుంది.? వైవాహిక జీవితంలో పోరాటం చేస్తూనే వెళ్ళిపోయింది.! గాంధీనగర్ పక్కనే జవహర్ నగర్ లో పెంట్ హౌస్ లో ఉంటున్న స్వేచ్ఛ ఇంట్లో చున్నీతో నిజంగానే ఉరి వేసుకుని కనుమూసిందా.? పోలీసులకు సమాచారం తెలిసి వెంటనే ఆమె భౌతిక కాయాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆమె తలిదండ్రులు శ్రీదేవి, తెలంగాణ శంకర్ దగ్గరలో రామ్ నగర్ లో నివాసం వుంటున్నారు. 13 ఏళ్ల సంధ్య కమల్ అనే కుమార్తె వుంది.మొదటి వివాహం విడాకులకు దారి తీసింది.! ఆ తర్వాత 'పూర్ణ చందర్ రావు' అనే మీడియా సహచరుడితో సహ జీవనం చేస్తూ ఉండేది.అతనితో కూడా కొద్దికాలంగా విభేదాలతో ఘర్షణ పడుతూ ఉన్నట్టు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.స్వేచ్ఛ స్వతహాగా ధైర్యవంతురాలు. పోరాటం చేస్తూనే వుంది.మంచి కవయిత్రి కూడా.ఆమె రచించిన 'మట్టిపూల గాలి' కవితా సంపుటిని రెండేళ్ల క్రితం విడుదల చేసింది. ప్రకృతిని ఎంతో ఇష్టపడే స్వేచ్ఛ అన్యాయాన్ని అంతే సూటిగా ప్రశ్నించేది. తెలంగాణ ఉద్యమంలో మహిళా పాత్రికేయురాలిగా తన వంతు కీలక పాత్ర పోషించింది.! తను పని చేస్తున్న ఛానెల్ ను ప్రభుత్వం అన్యాయంగా మూసేయించినప్పుడు ఢిల్లీ వెళ్లి పోరుబాట చేసింది స్వేచ్ఛ.! జర్నలిజం అంటే స్వేచ్ఛకు ఎంతో ఇష్టం. తొలుత 'మహా న్యూస్' లో చేరింది. ఆ తరువాత 'హెచ్.ఎం.టీవీ'.. అక్కడ నుంచి 12 ఏళ్లు 'టీవీ-9' లో చేసి మంచి యాంకర్ గా, హోస్ట్ గా, ఇంటర్వ్యూయర్ గా, న్యూస్ ప్రజెంటర్ గా గుర్తింపు పొందింది. కొన్నాళ్ళు మళ్ళీ 'వి-6'..లో చేసి గత మూడేళ్లుగా 'టీ-న్యూస్' లో చేస్తోంది.! 'నమస్తే తెలంగాణ' పత్రిక ఎడిట్ పేజీ లో వ్యాసాలు రాస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటూ వుంది.! ఇటీవలే జరిగిన జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కూడా గెలిచింది.మరి అంత కష్టం ఏమొచ్చిందో ఏమో మంచం బెడ్ పై నుంచి నిలబడి ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయి కనిపించింది.ఒక మంచి ఉద్యమ జర్నలిస్ట్ ను, మంచి రచయిత్రిని చిన్న వయసులోనే కోల్పోయామని ఆమె సన్నిహితులు సహోరులు..అశ్రు నివాళులు అర్పించారు.

## 'స్వేచ్ఛ' తండ్రి శంకర్ సంచల ఆరోపణలు..

'టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్యకి ఇదే అసలు కారణం..' అంటూ..ఆమె తండ్రి శంకర్ సంచలన ఆరోపణలు చేశారు.టీవీ యాంకర్ స్వేచ్ఛ సూసైడ్ వార్త తెలుగు మీడియా ప్రపంచాన్ని షేక్ చేసింది. ఎంతో ధైర్యవంతురాలైన స్వేచ్ఛ ఇలాంటి పని ఎందుకు చేస్తుంది.? అంటూ అందరూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రచయిత్రి, ధైర్యశాలి, గొప్ప వక్త అయిన స్వేచ్ఛ ఇలా చివరకు వదిలేసి వెళ్లింది అంటూ ఆమె మిత్రులంతా కూడా సంతాపాన్ని ప్రకటిస్తున్నారు. తోటి జర్నలిస్టులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్..మాజీ మంత్రి కేటీఆర్ వంటి వారు సైతం ఆమె మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.కాగా స్వేచ్ఛ ఆత్మహత్యకి కుటుంబకలహాలే కారణం అని తెలుస్తోంది. స్వేచ్ఛ తండ్రి తాజాగా తన కూతురి ఆత్మహత్య ఘటనపై స్పందించారు. తన కూతురు ఇలా చేసుకోవడానికి కారణం 'పూర్ణ చంద్రరావు' అనే వ్యక్తి కారణమని ఆరోపించారు. గత కొన్ని రోజులు వారిద్దరూ కలిసే ఉంటున్నారని తెలిపారు. ఇద్దరూ సహ జీవనం చేస్తున్నారని ఆయన అన్నారు. పెళ్లికి మాత్రం నిరాకరించాడని ..ఆ విషయంలోనే తన కూతురు మనస్థాపం చెంది ఉంటుందని ఆయన అన్నారు.'ఆయనతో కలిసి ఉండలేను నాన్నా..' అంటూ జూన్ 26న కూతురు చెప్పిందని స్వేచ్ఛ తండ్రి తెలిపారు. అతడ్ని కఠినంగా శిక్షించాలని స్వేచ్ఛ తండ్రి కన్నీటిపర్యంతం అయ్యారు. కాగా యాంకర్ స్వేచ్ఛకి పెళ్లై ఓ కూతురు కూడా ఉందని.. మొదటి భర్తతో విడిపోయిన తరువాత.. కూతురుతో పాటు ఉంటున్న స్వేచ్ఛతో కొన్నాళ్లుగా ఆ పూర్ణ చంద్రరావు అనే వ్యక్తితో సహజీవనం చేస్తున్నట్టు కన్నీటి మధ్య తెలిపారు.అయితే పూర్ణ చంద్రరావుని పెళ్లి చేసుకోమని యాంకర్ స్వేచ్ఛ ఒత్తిడిచేయడంతో.. అతను పెళ్లికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయని.. పెళ్లి విషయంలోనే యాంకర్ స్వేచ్ఛ చాలాసార్లు పూర్ణ చంద్రరావుతో గొడవలు పడేదని.. ఈ కారణమే ఆమె ఆత్మహత్యకి కారణం అని ఆమె తండ్రి ఆరోపణలు బట్టి తెలుస్తోంది.

## నివాళులు కాదు నిగ్గు తేల్చాలి..

'స్వేచ్ఛ' కోసం ఉమ్మడి కార్యాచరణ తీసుకోవాలని సర్వత్రా వినిపిస్తోంది.'స్వేచ్ఛ అంత్యక్రియలు' ముగిసేలోగా అతడిని అరెస్ట్ చేయాలనీ అందరం ముక్తకంఠంతో డిమాండ్ చేయాలంటున్నారు.స్వేచ్ఛ పిరికిపంద కాదు, ఉద్యమ జర్నలిస్ట్. ప్రజా ఉద్యమాల్లో నిమగ్నమైన తల్లిదండ్రులు, విప్లవ నేపథ్యం నుంచి వచ్చి పాత్రికేయురాలిగా ఎదిగిన తెలంగాణ బిడ్డ. సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్ నేత, కవయిత్రి. ప్రముఖ యాంకర్ కూడా.ఆమె మరణం సహజ మరణం కాదు. అది ఆత్మహత్య కూడా కాదు, అందుకు కుటుంబ కలహాల కారణం కాదు. అది ముమ్మాటికీ హత్య.అని స్వేచ్ఛ తండ్రి శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, ఆమె హత్యకు కారణం పూర్ణచంద్ర రావు. అతడి ప్రోద్బలం లేదా ప్రత్యక్ష పాత్రపై విచారణ జరిపి అతడిని తక్షణం అరెస్ట్ చేసి శిక్షించాలి. స్వేచ్ఛ అంత్యక్రియలు ముగిసేలోగా అతడిని అరెస్ట్ చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది.పెళ్ళయి పిల్లలు ఉన్నప్పటికీ స్వేచ్ఛను వివాహం చేసుకుంటానని నమ్మించి మూడేళ్ళుగా సాహచర్యం చేసి చివరకు మాట తప్పి మోసం చేయడంతో ఆమె చివరాఖరికి విడిగా ఉండటానికే నిర్ణయించుకుంది. తండ్రిని పిలిపించి ఆ సంగతి చెప్పింది కూడా. ఆ మరుసటి రోజు ఆమె ఉరి వేసుకుని చనిపోవడం అనుమానాస్పదం. ముక్కులోంచి రక్తం కారడం, సీలింగ్ ఫ్యాన్ కుఉరి వేసుకుందని అంటున్నారు గానీ బెడ్ పై తన కాళ్ళు మడిచి ఉండటం, ఆమెను చంపి... ఉరివేసినట్లు కూడా అనిపిస్తోంది.తన భౌతిక కాయాన్ని బెడ్ షీట్ లో పడుకోబెట్టి ఆసుపత్రికి తరలిస్తుంటే తను పెంచుకున్న కుక్క పిల్ల ఒక్కటే అరుస్తోంది.స్వేచ్ఛ మరణం పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.ఏది ఏమైనా, పోస్ట్ మార్టం రిపోర్ట్ ఆత్మహత్యగా తేల్చినా ఆమెను మానసికంగా శారీరకంగా వేధించి ఎటూ పాలుపోని స్థితికి తెచ్చి ఒకవేళ బలవన్మరణానికి కారణమైనప్పటికీ ఆ సదరు వ్యక్తి నిస్సందేహంగా శిక్షార్హుడు. హంతకుడే..అంటున్నారు.స్వేచ్ఛ కలిసి పనిచేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టియూడబ్ల్యూజె) ఆమెది 'అకాల మరణం' అని పేర్కొంటూ ఘన నివాళి అర్పించింది. కానీ అది కాదు చేయవల్సింది..ఆమె మరణం అనుమానస్పదంగా ఉన్నందున తన ఉద్యమ సహచరులుగా పోలీసు విచారణకు డిమాండ్ చేస్తూ కార్యక్రమం తీసుకోవాల్సిన తరుణమిది అంటూ సహచర జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఒక్క టీయూడబ్ల్యూజె సంఘం మాత్రమే కాదు, ఇతర జర్నలిస్ట్ సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలతో సహా వ్యక్తులు, మిత్రులు, మొత్తం పౌర సమాజం స్వేచ్ఛ 'అనుమానాస్పద' హత్యోదంతం పట్ల ఉదాసీనత వదిలి తక్షణం కార్యక్రమం తీసుకుని పోలీసు విచారణకై డిమాండ్ చేయాలి, పూర్ణచంద్ర రావును అరెస్ట్ చేసేదాక వదలకూడదు. అందుకు అవసరమైన స్వతంత్ర నిజ నిర్ధారణ కోసం ముందుకు రావాలన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.పూర్ణచంద్ర రావు డబ్బు, పలుకుబడి, రాజకీయ అండ గల వ్యక్తే కాక అతడు ఒక బీఆర్ఎస్ ముఖ్య నేత వద్ద పనిచేస్తున్నందున పోలీసు విచారణ పక్కదోవ పట్టే అవకాశం ఎంతైనా ఉందంటున్నారు. ఈ దృష్ట్యా ఒక ఉమ్మడి కార్యాచరణకు అందరం ఇప్పుడే కూడబలుక్కోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అన్నట్టు, స్వేచ్ఛ ఇటీవల మరోసారి తన సహచరుడితో దిగిన ఫోటోను పబ్లిక్ గా షేర్ చేసుకుంది. తర్వాతే వారిద్దరి మధ్య గొడవలు పెరిగాయని తెలుస్తోంది.!

## స్వేచ్ఛ కలం నుంచి జాలువారిన కవితలు..

నీ కౌగిలి
పట్టు విడిచిన మరుక్షణం
పోతుంది ప్రాణం

చుక్కల్లో చెల్లా చెదురై
మళ్ళీ నిన్ను చుట్టేయనా
చందమామ

ు ఇది స్వేచ్ఛ రాసిన కవిత!

వెన్నెలని కప్పుకున్న రాళ్ళు
చలిని ముద్దాడుతున్నాయి

వెన్నెల గీసిన సరిహద్దుల్లో
తమను తాము దాచుకున్నాయి

ఎటు నుంచి చూసినా
వెన్నెల లేనిదెక్కడ?

ప్రేమలేని
రాయి దేహమెక్కడ?

నేనొచ్చే దారి నిండా
వెన్నెల కుప్పలు పరచి చూడు
ఓ చందమామా...

కరిగిన వెన్నెలనై
భుజంపై తల వాల్చి


చీకటికెప్పుడూ దొరకని
నిదురనై పోతాను
ఓ చందమామా...

- ఇది స్వేచ్ఛ కవిత












RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 జూన్ 2025

# టి యు ఫ్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసనలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 30 న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమశ్రీనివాస్ రావు రాష్ట్ర కమిటీఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని మండల నియోజకవర్గ లలో అన్ని జిల్లా కేంద్రాలలో శాంతియుత నిరసనలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిరసనలు కొనసాగుతాయని ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ వేసి గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి 250 గజాల ఇంటి స్థలాన్ని 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించి మరియు డిమాండ్స్10వేల కోట్లతో సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆరోగ్య బీమా కార్డుల ఇచ్చి బస్సు ట్రైన్లలో ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన స్థలంవలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రక్కన ఉంటుందని ఈ శాంతియుత నిరసనకు అన్ని మతాల కుల సంఘాల పార్టీల మద్దతు ప్రకటించాలని శాంతియుత నిరసనను విజయవంతం చేయాలని కోరారు.



# సోలార్ ప్లాంట్ స్థాపనకు లక్ష్మి నరసింహ స్వామీ దేవాదయ భూముల పరిశీలన

ప్రజా గొంతుక:

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మి నరసింహ స్వామీ దేవాదయ భూములను పరిశీలించిన కృష్ణా రావు బృందం. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నటువంటి మహిళా సంఘాల చే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మి నరసింహ స్వామీ దేవాదయ భూములలో సోలార్ ప్లాంట్ స్థాపనకు స్థలం పరిశీలించిన చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణా రావు బృందం. కాగా స్థల పరిశీలనతో పాటు దగ్గరలో ఉన్న సబస్టేషన్ కి పవర్ సప్లై మరియు స్థలం అందజేత పై పరిశీలన జరిగినట్లు బృంద సభ్యులు తెలిపారు. నర్సాపూర్ మండలంలోని నాలుగు గ్రామ సంఘాల ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు మొదటగా రెండు మెగా వాట్ల విద్యుత్ చేయనున్నట్లు బృంద సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ కృష్ణా రావు తో పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు,నాబార్డ్ నుండి ఏ జిఎం రామ రావు,రామకృష్ణ,రెడ్ కో సంస్థ నుండి రవీందర్ చౌహాన్,జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్,విద్యుత్ శాఖ ఎ డి రమణ రెడ్డి, దేవాదాయ శాఖ ఇఓ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు తన అన్నలతో కలిసి స్వర్గీయ శాగంటి లక్ష్మికి నివాళులు

ప్రజాగొంతుక/ ఇనుగుర్తి /జూన్ /28



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో స్వర్గీయ శాగంటి లక్ష్మికి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర వద్ద కారు డ్రైవరుగా పని చేస్తున్న సురేష్ మాతృమూర్తి లక్ష్మి ఈనెల 19వతేదీన మృతి చెందారు.స్వర్గీయ లక్ష్మి దశదిన కర్మకాండ శనివారం ఇనుగుర్తిలో జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆమె కుమారులు జంపయ్య, సురేష్, వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను ఎంపీ రవిచంద్ర, కిషన్, దేవేందర్ లు పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,కేసముద్రం సింగిల్ విండో ఛైర్మన్ వెంకన్న గౌడ్,నాయకులు గుజ్జునూరి బాబూరావు,గండు నాగన్న,బేతమళ్ల చంద్రయ్య,గడ్డం వెంకన్న,గాడుదుల రాజన్న తదితరులు ఉన్నారు.



# మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ప్రభుత్వ భూముల వెతుకులాటలో కాలం వృథా చేస్తున్న రేవంత్‌సర్కార్:

ఆలయాలకైనా దారి ఇవ్వాలి..ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ఎన్నో సంవత్సరాలుగా రైతులు వ్యవసాయం చేసుకుంటూ, కొందరు తమ భక్తిశ్రద్ధలతో ఆలయాలు నిర్మించుకున్నారు. అయితే తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఆలయాలకు వెళ్లే మార్గాలను కూడా అడ్డుకుంటుండటం తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది.గ్రామస్తుల ఆహ్వానం మేరకు నేడు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మామిడిపల్లి ప్రాంతాన్ని పరిశీలించారు. ఆలయాలను సందర్శించి, స్థానికుల సమస్యలను స్వయంగా వినిపించారు. అనంతరం హౌసింగ్ బోర్డు అధికారులతో మాట్లాడిన ఆమె, “ఇది ఏళ్ల తరబడి సాగుచేసే భూములు, ఇక్కడ ప్రజలు స్వంతంగా ఆలయాలు నిర్మించుకున్నారు. కనీసం ఆ ఆలయాలకు వెళ్లేందుకు దారులు నిర్బంధించడం ఎంతవరకు న్యాయసంగతమో ప్రభుత్వమే తేల్చాలి” అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే, తక్షణమే ఆలయాలకు రహదారి అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్శనలో స్థానిక మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు సాగు చట్టాలపై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



రైతులకు వ్యవసాయ చట్టాలను చుట్టాలని చేయాలనే లక్ష్యంతో భూమి సునీల్ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్ర ఈ రోజు అనగా తేది 28.06.2025 నాడు భూదాన్ పోచంపల్లి లో లీఫ్స్ సంస్థ అద్వర్యం ప్రారంభించి,రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించటం, రైతుల న్యాయ అవసరాలపై అధ్యయనం చేయటం కోసం చేసే సాగు న్యాయ యాత్ర లో భాగంగా చౌటుప్పల్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద సాగు చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటమైనది ఇట్టి కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ మరియు రైతుల స%శీ%క్షేమ చైర్మన్ గౌరవ కోదండ రెడ్డి మరియు కమీషన్ సభ్యులు సునిల్ పాల్గొని దుక్కి దున్నే నాటి నుండి పండించిన పంటను మార్కెట్లో అమ్ముకునే వరకు రైతులు ఎదుర్కనే సమస్యలు,నాణ్యత లేని విత్తనాలు ,ఎరువులు పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లినపుడు మార్కెట్ మోసాలు జరిగినపుడు పంట బీమా అందనపుడు.వంటి మొదలగు అవసరం అయ్యే చట్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పంట యాజమాన్య పద్ధతులు నాణ్య మైన విత్తనాల ఎంపిక సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వంటి సాగులో చెప్పటే మెళకువలను సీజన్ కు ముందే రైతులకు రైతుముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్య్రక్రమం ద్వారా ప్రతి గ్రామంలో అవగాహన కల్పించటం జరిగింది.. తద్వారా సాగు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు పొందేలా రైతులకు సూచనలు, యూరియా ని తక్కువగా వాడటం, ఎరువులు, పురుగు మందులు కొన్నప్పుడు రషీదులని తీసుకొని పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్ర పరచుకోవటం వంటి విషయాలను గుర్తు చేసారు మరియు సరైన సమయంలో పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందించడం వలన రైతులు విత్తనాలు, ఎరువులు కొనడానికి ఉపయోగ పడిందన్నారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రోడ్డుకిరువైపులా మెట్ట భూమి ఎక్కువగా ఉంది కావున సాగు నీరు లేని కారణంగా సాగు. తక్కువగా ఉంది కావున నీటి సదుపాయం ఇచ్చినట్లయితే సాగు పెరుగుతుందనని కమిటీ ని కోరారు.మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు రైతు రుణమాఫీ 2 లక్షల లోపు అందరికీ రుణమాఫీ అయినది సాంకేతిక కారణాల వల్ల ఇంకా రుణమాఫీ త్వరలో చేయాలని కమిటీ నీ కోరారుఈ కార్యక్రమం లో స్థానిక మండల వ్యవసాయ అధికారి శ్రీ ముత్యాల నాగరాజు గారు,భువనగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులువెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,పి ఎ సి ఎస్ చైర్మన్ వెలిమినేడు, శ్రీ ఏనుగు రఘుమ రెడ్డి గారు పి ఏ సి ఎస్ చౌటుప్పల్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య మార్కెట్ కమిటీ సెక్రటరీ మరియు సిబ్బంది.మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు , మండల%శీ% లోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# లిక్కర్ స్కాం కల్వకుంట్ల కవిత

మర్రిగూడ మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ హెచ్చరిక.
(ప్రజా గొంతుక ప్రతినిధి పోల మల్లయ్య మర్రిగూడ):



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కు లిక్కర్ స్టాంప్ దొంగ కల్వకుంట్ల కవితకు హక్కు లేదు. అని ఆయన పేర్కొన్నారు. కల్వకుంట్ల కవితమ్మ టిఆర్ఎస్ పోయి బిఆర్ఎస్ పార్టీ పెట్టుకున్న ఘనత మీది, మీ యొక్క కుటుంబం లిక్కర్ స్కామ్ దొంగలు అందుకే ఫీవర్ జైల్లో చిప్పకూడు తినే ఘనత నీది మీ నాన్న మీ అన్న తారక రామారావు మరియు నీ బావ హరీష్ రావు జైలుకు పోయే పరిస్థితి మీది. తెలంగాణ వచ్చిన తర్వాత కవితమ్మ జైలుకు పోతే ప్రపంచ దేశాల్లో తెలంగాణ ఆడపడుచులకు నీ ముఖం చాట్ చేయాలి ఆ చరిత్ర నీది ,ప్రపంచ దేశాల లో పేరు పొందిన చంద్రబాబు నాయుడు ఘనత ఆయనది. చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత మీ కుటుంబానికి లేదు చంద్రబాబు నాయుడు దగ్గర నేర్చుకున్న గుణపాఠం చంద్రశేఖర్ రావు ది, కల్వకుంట్ల కవితమ్మ చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. ఆయన గురించి మాట్లాడితే మీ కుటుంబాల ఇండ్లను ముట్టడిస్తాం జాగ్రత్త కవితమ్మ, ఈ యొక్క కార్యక్రమంలో మర్రిగూడ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య ,ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్న ,మర్రిగూడ మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య మర్రిగూడ మండల గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు ,లంకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్ ,వీరమల్ల మల్లేష్ ,సత్తయ్య ,అంజయ్య ,వంగల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను ప్రధానిగా చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే చెల్లింది!

ఆర్థిక సంస్కరణల పితామహునికి ఘన నివాళి పీవీ సేవలు చిరస్మరణీయం %-% యువత ఆదర్శంగా తీసుకోవాలి: దేప భాస్కర్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు పాములపర్తి వేంకట నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్‌లో అల్కాపురి చౌరస్తాలో పీవీ నరసింహారావు వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-పీవీ నరసింహారావు ఓ సాధారణ రైతు కుటుంబం నుంచి దేశ ప్రధాని పదవి వరకు ఎదిగిన మహానేత.1991లో దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యూహాన్ని మలిచారు. ఉమ్మడి మార్కెట్ విధానం,విదేశీ పెట్టుబడులకు దారి తీసిన విధానాలు,విదేశాంగ వ్యవహారాల్లో తెచ్చిన స్పష్టత దేశ అభివృద్ధికి పునాది వేశాయి.తెలంగాణ మట్టికి పుట్టిన పీవీ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన లాంటి గొప్ప నాయకుడిని స్మరించుకోవడం ప్రతీ భారతీయుని బాధ్యత.అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి,పున్న గణేష్ నేత,బండి మధుసూదన్ రావు,సురేష్,తలాటి రమేష్,రాజు నాయక్,ధనరాజ్ గౌడ్,యాదవ రెడ్డి,ముప్పిడి లింగస్వామి గౌడ్,పగడాల ఎల్లన్న,రామకృష్ణ గౌడ్,పగడాల శ్రీశైలం,ప్రేమ్ నాయక్,నబి,పెద్దవూర సైదులు,మహమ్మద్,సలీం, సంతోష్,జగన్నాథం,శ్రీనివాస్,సైదారావు,గంటి నరేష్,రఫీ,మహిళా నాయకురాళ్లు లక్ష్మి, రేణుక, మాధవి,మమత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.సరూర్నగర్, ఆర్కేపురం, హరిపురి, అల్కాపురి కాలనీల వాసులు, పెద్దలు పాల్గొని పీవీ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# బస్వాపురం రిజర్వాయర్ నుండి గోదావరి జలాలను పిల్లాయిపల్లి కాలువలోకి మళ్లించాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు డిమాండ్ చేశారు




పిల్లాయిపల్లి కాలువలోకి వెంటనే నీటిని విడుదల చేసి రైతులకు ప్రజలకు త్రాగు సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి గంగాదేవి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.శనివారము చౌటుప్పల మండల కార్యదర్శి వర్గ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల, మండలంలోని రైతాంగానికి కీలకంగా త్రాగు సాగుకు ఉపయోగపడుతున్న పిలాయిపల్లి కాలువ మరమ్మతులు వెడల్పు,లోతు కోసం నీటిని బందు చేసి నెల రోజులలో పూర్తి చేసి సాగు నీటిని విడుదల చేసి ఇస్తామని చెప్పి నిర్లక్ష్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులు అని ప్రశ్నించారు.ఇప్పటికే అనేకమంది రైతులు నార్లు పోసుకొని నీటి కోసం ఎదురుచూస్తున్నారని, నారు ముదిరిపోయే ప్రమాదం ఉంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాల్వ పనులు పూర్తిచేసి తక్షణం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగాన్ని సమీకరించి ఆందోళన చేపడుతామని కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వము అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి కొందరికే ఇవ్వడం ఎట్లా కరెక్టని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామాలలో అర్హత ఉండి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్లను భూమాతలో వచ్చిన రెవిన్యూ భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వికలాంగులకు 6000 పింఛను వృద్ధులకు 4000 పిచ్చలు ఇవ్వాలని అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కృష్ణారెడ్డి కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి బొజ్జ బాలయ్య చింతల సుదర్శన్ బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసినఎమ్మెల్యే కడియం శ్రీహరి

క్లాసు రూంలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం చెప్పిన ఎమ్మెల్యే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

జూన్ 28 ( ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:







ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు మొదట తరగతి గదుల నిర్వహణ త్రాగునీటి సౌకర్యం విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా పరిశీలించారు పాఠశాలలోని సదుపాయాలు చెత్త మరుగుదొడ్ల నిర్వహణ సిజనల్ జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులకు సూచించారు విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు హాజరు శాతం పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థినీలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆత్మీయంగా పలకరించారు క్లాసు రూంలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం చెప్పడమే కాకుండా వారిని పలు ప్రశ్నలు అడిగారు విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు అనంతరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చూసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి చలించిపోయారు వెంటనే అక్కడి నుంచి గురుకుల సెక్రటరీతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు ఫర్నిచర్ లేకపోవడంతో విద్యార్థులు కింద కూర్చుంటున్నారని హాట్ వాటర్ సౌకర్యం కల్పించాలని జులై నెల పూర్తి కల్లా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని గురుకుల సెక్రటరీని ఎమ్మెల్యే కోరారు హనుమకొండలోని హంటర్ రోడ్ లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను త్వరలోనే అన్ని సౌకర్యాలు ఉన్న కొత్త భవనానికి తరలించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారుఅనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా విద్యను అందించాలన్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలనీ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు మా దృష్టికి తీసుకురావాలని సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు అక్కడి నుండి నేరుగా కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలో ఆహారం తాగునీరు కిచెన్ క్లాస్ రూమ్స్ టాయిలెట్స్ లను పరిశీలించారు మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు హాజరు శాతం పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యాలయం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు వర్షాకాలంలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివేలా ప్రోత్సహించాలన్నారు.....

# భవిషత్తు లో శివన్న గూడెం రిజర్వాయర్ నుండి చౌటుప్పల్ పట్టణానికి తాగునీరు అందించేలా డిపిఆర్ సిద్ధం

చౌటుప్పల్ మున్సిపాలిటి పై జరిగిన సమీక్షలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన జరగాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవడానికి అవసరమయ్యే మాస్టర్ ప్లాన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు హైదరాబాద్ కు చెందిన సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన స్టేటస్ను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, వాన నీటి కాలువలు, మురుగు నీరు శుద్ధి చేసే ప్లాంట్లు, పార్కుల అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, నూతన మున్సిపల్ పరిపాలన భవనము, షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణాల అభివృద్ధి తో పాటు సమగ్ర అభివృద్ధి పై ఫోకస్ పెట్టారు.వర్షాకాలంలో లక్కారం చెరువు నుండి వచ్చే వర్షపు వరద నీటి మళ్లింపు ఎటువైపు చేపట్టాలనే అంశంపై స్థానిక నాయకులు పలు సూచనలు చేశారు... 2011 జనాభా లెక్కల ప్రకారం నిర్ణయించిన తాగునీటి కేటాయింపుల ప్రకారం మాత్రమే ఇప్పటికీ తాగునీరు వస్తుందని.కానీ ఇటీవల గుణాత్మకంగా జనాభా పెరగడంతో ఆ త్రాగునీరు సరిపోవడంలేదని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకొచ్చారు. ప్రస్తుతం లక్ష జనాభా నివసిస్తున్న చౌటుప్పల్ పట్టణానికి, అదేవిధంగా మరో 30 సంవత్సరాల భవిష్యత్తుకు సరిపడే విధంగా త్రాగునీరు అందించడానికి శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకురావడానికి డిపిఆర్ సిద్ధం చేస్తున్నామని రాజ గోపాల్ రెడ్డి తెలిపారు.రాబోయే కాలంలో చౌటుప్పల్ జనాభా 5 లక్షల వరకు చేరుకునే అవకాశం ఉందని, ఒకవైపు ఇండస్ట్రియల్ పార్కు పూర్తయితే వేలాదిమంది ఉపాధి కోసం చౌటుప్పల్ కు వస్తారని, హైదరాబాద్కు దగ్గర ప్రాంతం కావడంతో ఎక్కువ సంఖ్యలో చౌటుప్పల్ ప్రాంతంలో నివాసం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎంత జనాభా పెరిగినా కూడా ఆ జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు.ప్రస్తుతం జీవన ప్రమాణాలు పెరిగిపోతున్నాయని పెరుగుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగానే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లక్కారం చెరువు, ఊర చెరువు నాగులకుంట చెరువులకు వచ్చే మురుగునీరుని బైపాస్ చేసి ఆ చెరువుల్లో వర్షపు నీరు నిలిచేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. చెరువులను సుందరీకరించుకోవడం వల్ల పట్టణంలో నివసించే కుటుంబాలు ఆహ్లాదకరంగా గడపడానికి వీలుంటుందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డి ఈ మనోరమ, చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటి గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు.. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం దుమ్ముగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగుతున్న దుమ్ముగూడెం మండల సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని, రెండవ రోజు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నిర్మాణం, పార్టీ విధి విధానాల గురించి కార్యకర్తలకు బోధించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ స్థానిక సమస్యలపై నిరంతరం అధ్యయనం చేసి ప్రతి కార్యకర్త సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఆందోళన పోరాటాల లో పాల్గొనాలని ఆయన గుర్తు చేశారు, ఈ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న కాలంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు, సిపిఎం పార్టీ లేని లోటు ప్రతి గ్రామంలో ప్రతి పంచాయతీలో కనిపిస్తుందని ఎక్కడ అభివృద్ధి పనులు జరగలేదని గుర్తు చేశారు. మళ్లీ సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండలంలో పూర్వ వైభవంరావాలని అభివృద్ధి వైపు వెళ్లాలంటే సిపిఎం ప్రజా ప్రతినిధులు గెలవాలి అప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.అదేవిధంగా రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలు పురుగుమందులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా గోదావరి ముంపు ప్రాంత గ్రామాలకు ఎత్తైన ప్రదేశంలో ఇల్లులు కట్టి ఇస్తామని గత కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి 2022 గోదావరి వరదల్లో పర్యటించే సందర్భంలో గుర్తు చేశారని ఆనాటి ముఖ్యమంత్రి వాటిని నెరవేర్చలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ ప్రాంత ప్రజల సమస్యను పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.పోడు భూములకు పట్టా రాని వాళ్ళందరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని తాతల తండ్రుల నుండి చేస్తున్న ప్రభుత్వ భూములకు కూడా పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా భూభారతి కమిటీ చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ప్రభుత్వాన్ని కోరారు, జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె మరియు గ్రామీణ బంధు కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య నిర్వహించారు. పాల్గొన్న వారు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భద్రాచలం టౌన్ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ ,మర్మం చంద్రయ్య ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ ,కొమరం చంటి, మర్మం సమ్మక్క ,కాక కృష్ణ సోడే రాంబాబు మాజీ వైస్ ఎంపీపీ సోయం నాగమణి, చుక్క గణేష్ రెడ్డి,మాజీ సర్పంచులు మడే రాజేష్ ,పూనం కనకదుర్గ, తెల్లం ధర్మయ్య పాండ్రు అచ్చిరాజు, బైరెడ్డి సతీష్ ,బిల్లా ముత్యాలరావు, అపక రంగయ్య ,అహ్మద్ హుస్సేన్, కారం బజార్ ,వరస చిన్నారావు , తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటల వల్ల అధిక లాభాలు ...

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు "తుమ్మల నాగేశ్వర రావు" , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యముందుగా ఎమ్మెల్యే మంత్రి శాలువా వేసి స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా నేడు రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని, రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు.అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి, రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 జూన్ 2025

# నల్లగొండ పట్టణంలో 3 రోజుల పాటు త్రాగు నీటికి అంతరాయం ...నల్లగొండ పురపాలక సంఘం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 28



నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు నందు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా నూతన కల్వర్ట్ నిర్మాణం చేయుటకై.... నీటి సరఫరా పైప్ లైన్ పనులు జరుగుచున్నవి... అందువలన ఐటిఐ ట్యాంకు నుండి నీటి సరఫరా జరుగు పెద్దబండ మరియు మిర్యాలగూడ రోడ్డుకు ఇరువైపుల గల కాలనీలు, కేశరాజుపల్లి మొ౹౹ ప్రాంతాలకు నీటి సరఫరాలో 3 రోజుల అంతరాయం కలుగును... ఈ మూడు రోజులపాటు ప్రత్యామ్నాయంగా ఇట్టి ప్రాంతాలకు ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయబడును... కావున పట్టణ ప్రజలు ఇట్టి అంతరాయన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేయనైనది...



# మండల కాంగ్రెస్ అధ్యక్షుని రేసులో గణపురం బచ్చిరెడ్డి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,బ్లాక్ అద్యక్షులు,యూత్ అధ్యక్షులుగా అభ్యర్థులను పీసీసీ కార్యవర్గం కోరడం జరిగింది.ఈ మండల పార్టీ అధ్యక్షుని రేసులో సీనియర్ నాయకులు గణపురం బచ్చిరెడ్డిని నియమిస్తే బాగుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కోరడం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రెసులో ఉన్న బచ్చిరెడ్డి మాట్లాడుతూ గత 20-30 సంవత్సరాల నుండి మాజీ రెవెన్యూ మంత్రి కమతం రామిరెడ్డి పీరియడ్ నుంచి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశామని గుర్తు చేశారు.కాబట్టి కాంగ్రెస్ పార్టీకి నమ్మినబంటుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయడం జరిగింది.కాబట్టి ముఖ్యంగా పార్టీలో సీనియర్ నాయకులను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గణపురం బచ్చిరెడ్డికి ఒక్కసారి అవకాశం కలిపించి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా నియమించడానికి పూనుకోవాలని అచ్చిరెడ్డి వర్గం కోరడం జరిగింది.

# శంకరన్నకు.. ధన్యవాదాలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి వేగవంతం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... చటాన్ రైల్వే బ్రిడ్జి దగ్గర ఉన్నటువంటి సమస్య గత 30 సంవత్సరాల నుండి వాహనాల రద్దీ ఎక్కువ ఉండడం వలన రాకపోకలకు అంతరాయం కలగడం అలాగే గంటలకొద్దీ రైల్వే గేట్ దగ్గర వాహనదారులు వేచి చూడడం జరుగుతూ వస్తుంది షాద్నగర్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి అక్కడ ఉన్న సమస్య పై ఉన్నత అధికారులకు.. తెలియపరచి వెంటనే చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి ఏర్పాటుకి రంగం సిద్ధం చేసినటువంటి వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే వాహనదారులకు కూడా ఈ యొక్క బ్రిడ్జి ధార ట్రాఫిక్ సమస్యలు తీరిపోతాయని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు



# గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహణ

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో అచ్చంపేటలో గోరింటాకు ఉత్సవం సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. హైందవ సాంప్రదాయాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరీదేవిని ప్రతిబింబించే గోరింటాకును ఆషాఢమాసంలో పూజించడం ఒక పురాతన ఆచారమని సమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతబాయి తెలిపారు. “గౌరీ ఇంటి ఆకు కాలక్రమేణా గోరింటాకుగా మారిందన్న నమ్మకంతో, ప్రతి ఆడపడుచు ఆషాఢమాసంలో ఈ ఆకును పూజించి చేతికి వేసుకోవడం ఆచారంగా పాటిస్తున్నారు,” అని ఆమె పేర్కొన్నారు. తరాలు మారినా హైందవ సాంప్రదాయాలు పల్లె ప్రాంతాల్లో ఇంకా ప్రాణాలతో కొనసాగుతుండడం గర్వకారణమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో హేమలత, సంగీతాబాయి, శకుంతల, లక్ష్మీబాయి, కృష్ణవేణి, చంద్రకళ, మంగమ్మ, దుర్గాబాయి, కవిత, వరలక్ష్మి, లతారెడ్డి, నారాయణమ్మ, గంగాబాయి, సీతామాలక్ష్మి, శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలు పరస్పరంగా గోరింటాకు వేసుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.



# ప్రభుత్వ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లో ఉన్న మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆమె, సమస్యలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు త్రాగునీటి లభ్యత లేకపోవడం వంటి సమస్యలను వ్యక్తపరచగా, వెంటనే స్పందించిన ఆమె మౌలిక సదుపాయాల లేని పరిస్థితి ఆవేదనకు గురిచేస్తోంది అన్నారు. పక్కనే ఉన్న అంగన్వాడీ పిల్లలతో కాసేపు సరదాగా వారితో ముచ్చటించారు. పిల్లల ప్రకారంగా ఇస్తున్నటువంటి ఫుడ్డు మరియు ఇతర వివరాలు అడిగి మరీ తెలుసుకున్నారు కావలసిన సదుపాయాల గురించి తక్షణమే వారికి ఏర్పాటు చేయాలని చెప్పి స్థానిక నాయకులకి అప్పజెప్పి త్వరితగతులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, “విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బాధ్యత గలదిగా వ్యవహరించాలి. పాఠశాలలకు తక్షణమే తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను” అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, మల్లాపూర్ పాఠశాల హెడ్‌మాస్టర్, మాజీ కార్పొరేటర్ జనగే భారతమ్మ-కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సిల్వేరి సాంబశివ, శ్రీనివాస్ యాదవ్, కుక్కల పురుషోత్తం, కాల్వ గణేష్ ముదిరాజ్, బొర్రా మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. ఖలీల్ పాషా, సంధ నాగేష్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం ...సాంస్కృతిక కార్యక్రమాలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:28





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం పాఠశాలలో ప్రతి శనివారం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా,ప్రతి శనివారం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఉల్లాసంగా పాల్గొన్నారు.



# ఘనంగా పి.వి నరసింహారావు 104వ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారత రత్న పి వి నరసింహారావు 104వ జయంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలకు రూపకల్పన చేసి...ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత దేశాన్ని ముందు వరసలో నిలిపిన దేశ భక్తుడు పి.వి నరసింహారావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని ప్రశంసించారు. 17బాషల్లో నిష్ణాతులు, రాజనీతిజ్ఞుడు, ప్రముఖ సాహితీ వేత్త, గ్లోబల్ ఇండియా సృష్టికర్త దివంగత పీవి నరసింహారావు చూపిన మార్గం దేశానికి ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్ మాజీ ఎంపీపీ మెండెం లలిత మధిర మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్ నిడమనూరు వంశీకృష్ణ, పత్తిపరపు సంగయ్య బొమ్మ కంటి హరిబాబు, బిట్ర ఉద్దండయ్య పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, కోట డేవిడ్, షేక్ రబ్బానీ, నూర్ మొహమ్మద్, సాలిక సురేష్ జాకీర్ హుస్సేన్, ఎర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ బాహాట శ్రీనివాసరాజు సిద్ధంశెట్టి సందీప్ దూదేకుల జానీ దోర్నాల సునీల్ మెండెం ఎంకన్న మొదలవారు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నుకొన్న సంఘాలకుశిక్షణ నిర్వహించిన..

- ఏపీఎం లతామంగేశ్వరి ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





ఓదెల మండలం కేంద్రంలోని మల్లికార్జున మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పదాధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంను సెర్ప్ సిఈవో ఆదేశాల మేరకు శుక్రవారం 21 గ్రామ సంఘం లు శనివారం 20 గ్రామ సంఘంలకు గ్రామ సంఘం లోని 3 పదాధికారులకు శిక్షణా ఏర్పాటు చేసినట్టు ఏపీఎం లతా మంగేశ్వరి తెలిపారు. ఈ శిక్షణ గ్రామ సంఘాలను ఏ విధంగా బలోపేతం చేయాలి, కార్యక్రమాలను ,సేవలను ఏ విధంగా అందించాలి, అనే వివరాలను శిక్షణ ఇవ్వడానికి సెర్ప్ నుండి సి అర్ పి కృష్ణవేణి, ఉపేంద్ర, పాల్గొని శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న, సెర్ప్ సిబ్బంది సీసీలు మారేళ్ల శ్రీనివాస్, పాలితం మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజకుమారి, అకౌంటెంట్ భవాని, పవన్ కుమార్ తో పాటు గ్రామ సంఘం పదాధికార్లు పాల్గొన్నారు.

# జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబిసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి..

జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకుల కు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం 4 రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగుతుందని అన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, టిఏ, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వయసు లోపు ఉండాలని , ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని , ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమం అందుతుందని, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని అన్నారు. ఆసక్తి అర్హత కల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు %స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తు జత చేసి పెద్దపల్లి కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని , నిరుద్యోగ ఎంబీసీ యువతీ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

సేవలను మరింత విస్తృత పరచాలి: లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజారెడ్డిలి
ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్




నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 13వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో నిర్వహించారు. 2024 -25 సంవత్సరంలో చేపట్టిన 83 సేవా కార్యక్రమాల జాబితాను అధ్యక్షులు మచ్చ శేఖర్ సమావేశంలో వివరించి రానున్న నూతన కార్యవర్గానికి సహకరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ గుంటుక సురేష్ హాజరై 2025 -26 సంవత్సర నూతన అధ్యక్షులుగా కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి,ఎర్ర సుమన్,జి ఎస్టి కోఆర్డినేటర్ బొమ్మకంటి నవీన్,జి ఏంటి కోఆర్డినేటర్ వాసం ప్రసాద్,జి ఎల్ టి పారిపెల్లి కోఆర్డినేటర్ శివప్రసాద్ లచే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు.సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు.శుద్ధ నీటి కేంద్రం,బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు,మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత,పర్యావరణ పరిరక్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన,ఆరోగ్యం,నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,జోన్ చైర్పర్సన్ ప్రకాష్,ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ ఆడెపు మధు,ప్రోగ్రాం చైర్మన్ బత్తిని భూమయ్య,మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్,కాటిపెల్లి రాంరెడ్డి,కోశాధికారి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ అధ్యక్షులు గంప ఆనందం,దాసరి గంగాధర్,ఎద్దండి దివాకర్,కొమ్ముల ఆదిరెడ్డి,ఎం జె ఎఫ్ ఇందూరి గంగాధర్,క్లబ్ సభ్యులు కట్కం కళ్యాణ్, కొయ్యేడి మహిపాల్,ఆడెపు రాంప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనీల్, సుధావేణి మురళి గౌడ్,సామల్ల గోపాల్, కనపర్తి శ్రీనివాస్, మండల్ శ్రీనివాస్,జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్,మోర రామ్మూర్తి,శ్రీ గద్దె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పరిస్థితి పై కార్యాచరణ చేపట్టాలి - డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్






– మంచిర్యాల శనివారం డబ్ల్యూ జేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టుల పరిస్థితికి అద్దం పడుతున్నాయని – పదిహేను రోజుల్లో నలుగురు జర్నలిస్టుల మృతి చెందడం బాధాకరమని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితులు చాలా ఆవేదనకరంగా ఉన్నాయని గడచిన 15 రోజుల్లోనే నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడటం ఆవేదనకరమని కూడా ఆయన చెప్పారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా శనివారం అయిన జిల్లా కేంద్రానికి వచ్చారు. స్థానిక సీ-4 ఛానల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా చానల్స్ యాజమాన్యాల లక్ష్యాలు, వేధింపులకు తాళలేక మానసిక ఒత్తిళ్లకు లోనై జర్నలిస్టుల ముద్రవాతం మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆత్మహత్యలపై స్పందించి ప్రత్యేక కార్యచరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ విషయానికొస్తే జిల్లా కమిటీలు దాదాపు అన్ని మండలాలకు ప్రాతినిధ్యం తగ్గేలా చూస్తామనేని హామీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు మూడు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకొని అధికారికంగా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించను కరుణాకర్ వెల్లడించారు.కాగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పార్వతి రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు పరశురామ్, దుస్స శివప్రసాద్, ఈదునూరీ సారంగరావు ఆధ్వర్యంలో కమిటీ నియమించడం జరిగింది..నూతన జిల్లా కమిటీ ఇదే.వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా పార్వతి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ రవి గౌడ్ ను ఎన్నుకోగా కమిటీ సలహాదారులుగా బీరం రవి, మట్టే రవీందర్ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా కనుకుంట్ల వెంకట రాజ్, అల్లంల కుమార స్వామి, మామిడాల రవీందర్, పినుమల్ల గట్టయ్య, కోశాధికారిగా దేగ ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులుగా కంది రాజేష్, కొల్లూరి తిరుపతిని ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయి కమిటీ త్వరలో నియమించడం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ణాకర్ వివరించారు.

# విద్యార్దులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు...

కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష...
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







ప్రస్తుత విద్యా సంవత్సరంలో 90% విద్యార్దులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విద్యా సంవత్సరం ప్రారంభం లోనే లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం పాఠశాలలో 10 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చేశామని, ఎక్కడైనా ఇంకా అవసరం ఉంటే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావున మధ్యాహ్న భోజనం నాణ్యత లో పరిశుభ్రంగా ఉండేలా, వండే వంటలు క్వాలిటీ గా ఉండాలని, పాఠశాలలో పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు చదువుతున్నారు కానీ అది అర్థం చేసుకోలేక పోతున్నారని,దీనిని అధిగమించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరువ చూపి పని చేయాలని అన్నారు.ప్రతి 2 నెలలకు కాంప్లెక్స్ పరిధిలో రివ్యూ సమావేశాలు నిర్వహించాలని, వీటిని పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపు పై సమావేశాలు పెట్టుకోవాలని అన్నారు. 90 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా మనం పని చేయాలని, దీనికి అనుగుణంగా అవసరమైన ప్రణాళికలను పాఠశాల పరిధిలో సిద్దం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పీఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం రామయ్యపల్లి గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మంటరీ రూమ్, కిచెన్, జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని రైస్ స్టాక్, కూరగాయలను తనిఖీ చేసిన కలెక్టర్ నీట్ గా మేయింటేన్ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంటారాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంటుంది, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత వ్యాయామం చేయాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పురపాలక సంఘం సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్


ప్రజా గుంతక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పురపాలక సంఘం సమావేశ మందిరం నందు శనివారం రోజు ఉదయం వార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మరియు ఆర్పీలతో సమీక్ష సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో సిబ్బంది పేరు వారి ఫోన్ నెంబర్ తో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది.వార్డుల్లో ప్రజల సమస్యలు ఎప్పటికీ అప్పుడు పరిష్కరించాలని, వార్డులలో ఆర్పీలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి మంజూరు అయిన ఇల్లు కట్టుకునే విధంగా చూడాలని వార్డ్ ఆఫీసర్ కి తెలియడం జరిగినది వార్డ్ ఆఫీసర్స్ కచ్చితంగా ఉదయం నుండి వార్డులలో ఉండి శానిటేషన్, వాటర్ ,చెత్త ట్రాక్టర్ వస్తున్నది లేనిది చూసుకోవాలని చెప్పడం జరిగింది.అనంతరం పరిశుద్ధ సిబ్బందికి బట్టలు పారిశుధ్య సామాగ్రి సబ్బులు నూనె ,బెల్లం మాస్కులు, రేడియం జాకెట్స్ మరియు ఇతర పరికరాలను అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కే నరసింహారెడ్డి మున్సిపల్ కమిషనర్,శ్రీధర్ రెడ్డి మేనేజర్, ఎం రాములు మున్సిపల్ ఇంజనీర్ ,అన్ని వార్డుల వార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ ఆర్పీలు కార్యాలసిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది పురపాలక సంఘం కార్యాలయంలో స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న బోధల బాలయ్య కు జూన్ 2025 తో సర్వీస్ ముగుస్తున్నందున ఆయన సేవలకు గాను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేసి శాలువాతో సత్కరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి మేనేజర్, బిల్ కలెక్టర్ కార్యాల సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ సరపరా అంతరాయానికి గృహ,వాణిజ్య వ్యవసాయ,పరిశ్రమల వినియోగదారులు సహకరించగలరు ..బి.అమర్ సింగ్,ఏఈ మిర్యాలగూడ రూరల్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: మిర్యాలగూడ: నల్గొండ జిల్లా బ్యూరో:జూన్: 28



తేది.29 జూన్ 2025 ఆది వారం నాడు మిర్యాలగూడ మండలం, యాద్గర్పల్లి విలేజ్ లో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చు 33కేవీ లైన్ ఎరెక్షన్ పనులు చేయుచున్నందున , ఇండస్ట్రియల్- 2' ఫీడర్ పరిధి లో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడును కావున దయచేసి గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నాము .

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం 29 జూన్ 2025

# మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలి...

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు ఎరువులు, విత్తనాల సరఫరా పట్ల రైతులు ఆందోళన చెందవద్దు

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ ఇన్ ఫ్రా ఏర్పాటు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి శివ కిరణ్ గార్డెన్స్ లో 4 మండలాల అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ, పౌరసరఫరాల శాఖ, సింగరేణి , జాతీయ రహదారుల భూ సేకరణ, వైద్య శాఖ, మిషన్ భగీరథ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యా శాఖ, నీటిపారుదల శాఖ పని తీరు సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో రైతులకు ఎరువులు విత్తనాలు స్టాక్ కొడుతూ ఉందని దుష్ప్రచారం జరుగుతుందని, మన దగ్గర అవసరానికి మించి స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉందని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను, పీక్ డిమాండ్ దృష్టిలో ఉంచుకొని మంథని ప్రాంతంలో అవసరమైన సబ్ స్టేషన్, అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గంగదేవిపల్లి లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వారం రోజులలో శంకుస్థాపన చేయాలని, మచ్చుపేట లో 132 కేవి సబ్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మంథని పట్టణంలో విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు (ఫ్లక్చువేషన్) జరుగుతుందని, దీనిని వెంటనే ఎస్ఈ ప్రత్యేకంగా సమీక్షించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి సబ్ స్టేషన్ వారిగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా పరిష్కరించాలని, రాబోయే 3 నెలల పాటు విద్యుత్ సరఫరా చాలా కీలకమని, అధికారులు అప్రమత్తం ఉండాలని మంత్రి తెలిపారు.సన్న బియ్యం సరఫరాకు సంబంధించి ప్రజలలో స్పందన తెలుసుకోవాలని అన్నారు. మంథని పరిధిలో నూతనంగా 1417 రేషన్ కార్డులు జారీ చేశామని, 12 వేల 559 సభ్యులకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు రేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ఎక్కడ కోతలకు ఆస్కారం ఉండడానికి వీలు లేదని అన్నారు. మంథని ప్రాంతంలో పైలేట్ ప్రాజెక్టు క్రింద రేషన్ షాపు వద్ద చిన్న సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. రేషన్ షాపు లకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని అన్నారు. మంథని ఆసుపత్రికి వచ్చే రోగులను అధికంగా గోదావరిఖని, పెద్దపల్లి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ పద్దతి వెంటనే మార్చుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను తప్పనిసరిగా అటెండ్ కావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంథని ఆసుపత్రిలో బయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రి పని తీరు పై ప్రత్యేకంగా వచ్చే నెల సమావేశం ఉంటుందని , పని తీరు ఇంప్రూవ్ కావాలని అన్నారు. మంథని ప్రాంతంలో వైద్య శాఖ పరిధిలో సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి డి.ఎం.హెచ్.ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని పరికరాలు, సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. మంథని పట్టణ ప్రజలకు త్రాగు నీటి సరఫరా స్థిరికరణ చేసేందుకు మిషన్ భగీరథ తో పాటు పాత వ్యవస్థ పునరుద్దరణకు ప్రతిపాదనలు వారం రోజులలో అందించాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం ఉన్న పాత స్కీం పునరుద్ధరణకు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. మంథని ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలని, రాబోయే నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా ఉపాధి హామీ పనుల క్రింద కాల్వల డీ సిల్టింగ్ జరగాలని అన్నారు. మంథని ప్రాంతంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి చేయాలని అన్నారు. అటవీ అనుమతుల మంజూరు ప్రక్రియ, ప్రాజెక్టు డిపిఆర్ రూపకల్పన సమాంతరంగా జరగాలని అన్నారు. పోడు భూముల పట్టాలు ఉన్న రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎక్కడా కొత్తగా అటవీ నరికివేత జర్గకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నూతన బస్సు రూటు కనీసం 10 రోజులు నడపాలని అన్నారు. మంథని డిపో బస్టాండ్ ఆధునీకరణ పనులు ప్రారంభించాలని, త్వరలోనే రవాణా శాఖ మంత్రి చే శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో సిమెంట్, స్టీల్, ఇటుక ధరలు పెరగకుండా చూడాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీల ద్వారా వ్యాపారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలో ఏ.సి.డి.పి క్రింద పంచాయతీ రాజ్, ఆర్ %డ% బీ క్రింద మంజూరు చేసిన పనుల పురోగతి వివరాలు వారం నాటికి తయారు చేసి అందించాలని అన్నారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుందిళ్ళ గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం అర్హులకు అందించేందుకు ఎంజాయ్ మెంట్ సర్వే చేశామని, గ్రామ సభ నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే పరిహారం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం గ్రామ సభలో క్లియర్ చేసిన 52 మంది రైతులకు వారం రోజులలో పరిహారం అందిస్తామని అన్నారు. జాతీయ రహదారి సంబంధించి పెండింగ్ భూ సేకరణ 80 శాతం అవార్డు పాస్ చేశామని, వీరికి త్వరలోనే పరిహార చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. అంతకుముందు రామగిరి, ముత్తారం, మంథని, మండలాలకు సంబంధించి 4 కోట్ల విలువ గల కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాచీన దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఆర్డీవో వేణుమాధవ్ ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 28)సూర్యాపేట ప్రతినిధి:

ప్రాచీన దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి చివ్వె%శీ%ల మండలం ఉండ్రుగొండ లోని శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ దేవాలయ అభివృద్ధి ప్రచార రథానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు చకిలం ఫణికుమార్ మాట్లాడుతూ గత కొంతకాలంగా దేవాలయ అభివృద్ధికి తన సొంత నిధులతో ఎంతో కృషి చేశానన్నారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో దేవాలయ అభివృద్ధి కోసం ప్రచార రథాన్ని పంపుతూ ప్రాచీన దేవాలయాల ప్రాముఖ్యతను తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ కొత్త ఆంజనేయులు, అర్చకులు దరురి రామానుజాచార్యులు, దరురి శ్రీధర్ ఆచార్యులు, భజన మందిరం చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్ రావు,కాకి మల్లారెడ్డి,లక్కరాజు రమేష్, చారి,బసవయ్య, చకిలం రమాదేవి, బానోతు కౌసల్య,గోలి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిసి డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలను మంచిరియల్ లోనే కొనసాగించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల శనివారం బిజెపి నాయకులు కలెక్టరుకు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 మరియు 2024 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 నూతన బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా మంచిర్యాల జిల్లాకు ఒక బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కేటాయించడం జరిగింది కానీ దాన్ని గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది మంచిర్యాల జిల్లాలో బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇక్కడ ఉన్న బడుగు మరియు బలహీన వర్గాల విద్యార్థులు దాదాపు 150 నుండి 200 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లి చదువుకోవడంతో పాటు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు దీనితో తల్లిదండ్రులకు ఆర్థిక భారం మరింత ఎక్కువ అవుతుందని ఈ విషయమై గతంలో కూడా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన దాఖలు ఉన్నాయి కావున ఇప్పటికైనా మంచిర్యాల జిల్లా లో ఉన్న బీసీ విద్యార్థులందరికీ న్యాయం జరిగేలా బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను మంచిర్యాలకు రప్పించే విధంగా ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అశ్విన్ రెడ్డి మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన మంత్రి...

ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న మంత్రి...

సినిమాటోగ్రఫీ రోడ్లు భవనాల శాఖ మంత్రి....... కోమటిరెడ్డి వెంకటరెడ్డి..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 28

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమనీ హెచ్చరించిన మంత్రి కోమటి రెడ్డి...మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసి,కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నాని స్పష్టం చేశారు....మీడియా స్వేచ్ఛను బెదిరింపులతో,దాడులతో అడ్డుకోవాలని ప్రయత్నించడం హేయనీయం... మహా న్యూస్ పై దాడికి పాల్పడిన వారితో పాటు,ఉసిగొల్పిన వారినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచన....

# సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాలోత్ సురేష్ నాయక్



హైదరాబాద్ జూన్ 28 న్యూస్ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ జరిగింది ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నూతన కమిటీ నియామకంలో మానుకోట జిల్లా కురవి మండలం రాజోలు గ్రామం బాలుతండాకు చెందిన మాలోత్ సురేష్ నాయక్ ను సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు, ఈ పదవిలో మాలోత్ సురేష్ నాయక్ రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమాకానికి సహకరించిన జాతీయ కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ., ఈ రాష్ట్రంలో గిరిజన లంబాడీల సమస్యల కోసం పోరాడుతానని, రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా లంబాడాలకు అన్యాయం జరుగుతుందని వాటిని చూస్తూ సహించేది లేదని త్వరలోనే వాటిపై పోరాటం మొదలుపెడతానన్నారు. లంబాడీల పండుగలు, భాష, సాంప్రదాయం చాలా గొప్పవైనవని వాటిని పరిరక్షించే దిశగా జాతిని బిడ్డలను జాగృతి పరిచి చైతన్య దిశగా నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ రాష్ట్రంలో లంబాడీలను %ూు% రిజర్వేషన్ నుండి తొలగించే ప్రయత్నం కుట్ర చాపకింద నీరులా జరుగుతంది.లంబాడీల పట్ల అలాంటి పిచ్చి ఆలోచనలు చేస్తే సేవాలాల్ సేన చూస్తూ ఊరుకోదని రాష్ట్రంలో గిరిజన లంబాడా తండాల్లోని ప్రతి బిడ్డను జాగృతి పరిచి ఈ రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఉద్యమం సేవాలాల్ సేన చేస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గంలో లంబాడీలకు చోటు కల్పించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ రాష్ట్రంలో ఒక ప్రభుత్వాన్ని గద్దె ఎక్కించాలన్నా గానీ తిరిగి అదే గద్దె నుండి దించాలన్న అది లంబాడీల వల్లే సాధ్యమనే విషయాన్ని రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు గుర్తు పెట్టుకోవాలి అని గుర్తు చేశారు. గిరిజన లంబాడా జాతిని, జాతి బిడ్డల భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని లంబాడా సామాజిక వర్గానికి చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు నిస్వార్థంగా కృషి చేయాలని, అగ్రవర్ణ నాయకులకు ఊడిగం చేస్తూ బంజారా జాతి భవిష్యత్తును పణంగా పెట్టకూడదని సూచించారు.ఈ సందర్భంగా నూతన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి




కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,పీసీసీ ఉపాధ్యక్షులు ఎంజీఆర్ వినోద్ కుమార్ రెడ్డి,కోఅబ్జర్వర్,రామ్ శేటి నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఈ నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాల్లో పార్టీ అధ్యక్షులుగా పనిచేసేందుకు నాయకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్ల నుంచి పనిచేసిన వారికి ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుందని అన్నారు.పార్టీలో కష్టపడే వారికి సముచిత స్థానం కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలలో వారి గెలుపునకు కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసి అందరినీ కలుపుకొని పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మాజీ ఎంపీపీ సత్యాహరిచంద్ర,బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్,పాంబండ దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు రాంచందర్ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు రవీందర్ నాయక్,కుమ్మరి స్వామి,మాజీ ఎంపీపీ అంజిలయ్య,కృష్ణారెడ్డి,నారాయణ,శివరాం నాయక్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్ నీలి ప్రకాష్ చేతుల మీదుగా ఉచిత నోట్ బుక్స్ పంపిణీ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం.లింగాపురం పాఠశాలలో ఉచిత నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింధి.ఈ కార్యక్రమం లో దాత పరుచూరి మనోహర ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో నాణ్యమైన విద్య అందుతుందనీ, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉపదేశించారు.గతంలో కూడా 40 వేల రూపాయలు విలువ చేసే బెంచీలు మరియూ నోట్ బుక్ లు పాఠశాలకు వితరణ చేయడం జరిగింది. తన సొంతవూరు కు సేవ చేసే అదృష్టంని సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతు పిల్లలు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరాలని అభిలషించారు.మీకోసం మేమున్నాం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నారనీ, మౌలిక సదుపాయాల లేమిని ఇటువంటి దాతలు ముందుకు వచ్చి తీరిస్తే పిల్లల భవిష్యత్తు బంగారమవుతుందనీ, ప్రతీ ఒక్కరూ కూడా ఇదే మార్గదర్శకంగా తమ వంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు రాజు, సీనీయర్ ఉపాధ్యాయులు జవ్వాధి నరేంద్రబాబు,ఉపాధ్యాయ లు నరేష్, ప్రత్యూష,గ్రామ పెద్దలు బండారి రామకృష్ణ ,మేడిచర్ల సూర్యరాజు ,నీలి ప్రకాష్,తడికల నరేష్ ,మనోహర్, మేడబత్తిని వాసు తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి...

## పాల్గొన్న మంత్రులు,ఎమ్మెల్యే గాంధీ,మేయర్,అధికారులు



శేరిలింగంపల్లి ప్రతినిది, జూన్ 28 (ప్రజాగొంతుక) : ఐటీ కారిడార్‌లోని వాహనదారులకు ఊరట కల్పించేందుకు మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొండాపూర్ వరకు 6 వరుసలతో నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గనుంది. ఔటర్ రింగు రోడ్డు నుంచి కొండాపూర్ వరకు రూ.182.72 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్?కు పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేయగా, శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మొత్తం 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా ఈ ఫ్లైఓవర్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. ముఖ్యంగా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రధాన వాణిజ్య ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. కొండాపూర్, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఇకపై ఎలాంటి ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా నేరుగా ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవచ్చు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు, స్థానిక నివాసితులు, విమానాశ్రయ ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకరెడ్డి, ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్ఈ శ్రీ లక్ష్మీ, ఈఈ నామ్య, డీఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ, జిహెచ్ఎంసి ఎస్ఈ శంకర్ నాయక్, డీఈ ఆనంద్, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద స్సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా ను పరామర్శించిన బచ్చన్నపేట మండల నాయకులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్ళి, వారిని పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించడం జరిగింది. వారు త్వరగా కోలుకొని జనాల్లోకి రావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, పులిగిల్లా పూర్ణచందర్, మాజీ సర్పంచులు నరెడ్ల బాల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ముసిని రాజు, మల్లవరం వెంకటేశ్వర రెడ్డి,వేముల సాగర్ గౌడ్, యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్,కంసాని మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, కర్నాల వేణుగోపాల్, బొమ్మెన సందీప్ గౌడ్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, అట్లా సందీప్ రెడ్డి, కోయడి శ్రీనివాస్ గౌడ్, కపర్తి హరిప్రసాద్, దసరాం శ్రీనివాస్, పారుపల్లి చంద్రమౌళి, పిడుగు మహేష్, బోడిగం శ్రీపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, గందమల్ల మహేష్,ముసిని శ్రీశైలం గౌడ్, రామాంజయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి ..

## రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

## అభివృద్ధి పనులలో భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం

## పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి, రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హక్కులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు మందిని పట్టణంలో జ్యుడీషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 30న భూమి కౌలు బహిరంగ వేలము...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని పోత్కపల్లి శ్రీ రాజగోపాలస్వామి దేవస్థానము, యొక్క ఇనాం భూముల కౌలు ఒక సంవత్సరమునకు గాను అనగా తేది: 01-07-2025 నుండి తేది: 31-05-2026 వరకు కౌలు చేసుకొనుటకు కౌలు బహిరంగ వేలము తేది: 30-06-2026 సోమవారము రోజున సదరు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయములో ఉదయం 10 గం.లకు నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు ముందుగా ధరావత్తు చెల్లించి కౌలు వేలములో పాల్గొనగలరని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుక



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ముదిగొండ మండలం అమ్మపేట గ్రామ ఎస్సీ కాలనీ వాస్తవ్యులు మునగాల కొరివి వీరయ్య రంబయమ్మ ముద్దుల మనవడు మునగాల గోపాలరావు ఉమా దంపతుల గారాలపట్టి చిరంజీవి సోను సూద్ ప్రథమ జన్మదిన వేడుకలు తమ స్వగృహమునందు పాస్టర్ నామ్ పాల్ ఆధ్వర్యంలో ప్రార్థన పూర్వకంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రామ ప్రజలు బంధుమిత్రులు తదితరులు పాల్గొని చిరంజీవి సోమసూద్ ను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు.